**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :177 సోమవారం, జనవరి 27, 2025 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




# మార్చిలోగా అర్హులందరికీ పథకాలు అమలు: సీఎం రేవంత్

## 4పథకాలు అమలు చేస్తాం: ముఖ్యమంత్రి రేవంత్

- రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా
- 26వ తేదీ రాత్రి నుంచే రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయి
- రైతుకు కాంగ్రెస్‌కు మధ్య బలమైన అనుబంధముంది
- ఇందిరమ్మ ఇళ్లు అంటేనే వైఎస్సార్ గుర్తొస్తారన్న ముఖ్యమంత్రి
- ఒక్క కొడంగల్‌లోనే 20 వేల వరకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ
- నారాయణపేట జిల్లా చంద్రవంచ సభలో ప్రసంగం

మహబూబ్‌నగర్: 'రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ మార్చి 31లోగా నాలుగు పథకాలను అందజేస్తాం. అప్పటివరకు కార్యక్రమాలు కొనసాగుతాయి. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున జనవరి 26 అర్ధరాత్రి నుంచే టకీటకీమని రైతుల ఖాతాల్లో పడతాయి..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. 'భూమికి విత్తనానికి మధ్య ఎలాంటి బంధముందో, రైతుకు కాంగ్రెస్‌కు మధ్య అలాంటి బలమైన అనుబంధముంది. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ఎల్బీ స్టేడియం వేదికగా రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ప్రకటించారు. రూ.1,200 కోట్ల విద్యుత్ బకాయిలను

(మిగతా 2వ పేజీలో)

# ప్రధాని మోదీకి కూడా మన శకటం నచ్చింది: సీఎం చంద్రబాబు



- ఢిల్లీలో వేడుకగా రిపబ్లిక్ డే
- ఏపీ నుంచి ఏటికొప్పాక బొమ్మలతో కూడిన శకటం ప్రదర్శన
- మోదీ సహా ప్రముఖులందరూ మన శకటం పట్ల ఆసక్తిచూపారన్న చంద్రబాబు
- సీఎం చంద్రబాబు వినూత్న ప్రెస్ మీట్.. ఏఐతో లైవ్ కవరేజీ
- టెక్నాలజీ వాడకంలో సీఎం చంద్రబాబు ఎల్లప్పుడూ ముందంజలోనే
- ఉండవల్లి నివాసంలో ఏఐ కెమెరాలతో ఏర్పాట్లు
- సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేయించిన మంత్రి లోకేశ్

దేశ రాజధాని ఢిల్లీలో నేటి రిపబ్లిక్ డే వేడుకల్లో అందమైన ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటం అందరినీ ఆకట్టుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి కూడా మన శకటం నచ్చిందని అన్నారు. ఇతర ప్రముఖులు కూడా ఏపీ శకటం పట్ల ఆసక్తి ప్రదర్శించారని తెలిపారు. ఏటికొప్పాక బొమ్మలు కళాకారుల సృజనాత్మకతకు మారుపేరు అని చంద్రబాబు అభివర్ణించారు. ఏపీ శకటం రూపకల్పనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికత వినియోగంలో ఎల్లప్పుడూ ముందుండే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా మరో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తొలిసారి కెమెరామెన్లు, వీడియోగ్రాఫర్లు లేకుండానే ఏఐ వ్యవస్థతో ప్రెస్ మీట్ నిర్వహించారు. కృత్రిమ మేధ సాయంతో ప్రెస్ మీట్ ను లైవ్ కవరేజీ అందించారు. దీనికోసం ఉండవల్లిలోని తన నివాసంలో ఏఐ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కావడంతో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ మంత్రి నారా లోకేశ్ అంగీకరించలేదు. సొంత నిధులు వెచ్చించి లోకేశ్ స్వయంగా ఈ ఏర్పాట్లు చేయించారు. సమావేశ మందిరంలో నాలుగు కెమెరాలతో మల్టీవీడియో కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేశారు. హాల్ లోకి ఎంటరైన సీఎం చంద్రబాబు.. ఇందులోని ఓ కెమెరాకు సూచనలు ఇవ్వడంతో లైవ్ ప్రారంభమైంది. చంద్రబాబు దావోస్ పర్యటన విశేషాలు చెబుతుండగా.. సీఎంను కేంద్రంగా చేసుకుని, ఆయన సెంటర్ ఫ్రేమ్ లో ఉండేలా సర్దుబాట్లు చేసుకుంటూ ఏఐ వ్యవస్థ వీడియో ఔట్‌పుట్ ఇచ్చింది. కాగా, ప్రెస్ మీట్ లైవ్ కవరేజీకి దాదాపు 8 మంది కెమెరామన్లు, సిబ్బంది అవసరం.. అయితే, ఏఐ వ్యవస్థ ద్వారా ఒక్కరితోనే ఈ పనంతా చక్కబెట్టవచ్చు. దీంతో ప్రెస్ మీట్ జరుగుతున్న హాల్ లో వీడియోగ్రాఫర్ల హడావుడి, అనవసర గందరగోళం తప్పుతుంది.

# తడిబట్టలతో రా.. నేనూ వస్తా

## సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ సవాల్



గజ్వేల్, జనవరి 26: పాలమూరును ఎవరు నిర్లక్ష్యం చేశారో ప్రమాణం చేసేందుకు పవర్‌ఫుల్ కురుమూర్తి దేవాలయానికి నువ్వు తడి బట్టలతో రా.. నేను కూడా వస్తానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల గురించి బీఆర్ఎస్ పట్టించుకోలేదంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గ అభినందన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్, టీడీపీ హయంలో పాలమూరును మోసం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కల్వకుర్తి, నెట్టంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులను నీటిపారుదల శాఖ మంత్రిగా తాను రాత్రింబవళ్లు అక్కడే పడుకొని రూ.నాలుగు వేల కోట్లు ఖర్చు చేసి 6.5 లక్షలసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్, టీడీపీ హయంలో పాలమూరును మోసం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కల్వకుర్తి, నెట్టంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులను

(మిగతా 2వ పేజీలో)



# జనసేన పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక సందేశం

- జనసైనికులకు, వీరమహిళలకు పవన్ బహిరంగ లేఖ
- అనవసర వివాదాల జోలికి వెళ్లవద్దని సూచన
- తాను ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదని స్పష్టీకరణ

జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన పార్టీ శ్రేణులకు కీలక సందేశం అందించారు. ప్రియమైన జనసైనికులకు, వీరమహిళలకు, జనసేన నాయకులకు నా హృదయపూర్వక నమస్కారం... అంటూ బహిరంగ లేఖ రాశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన–టీడీపీ–బీజేపీలతో కూడిన ఎన్డీయే కూటమి సాధించిన అద్వితీయ ఘనవిజయం చారిత్రాత్మకం అని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ సాగించిన నిరంకుశ పాలనపై, పాలకుల అవినీతిపై, సంఘ విద్రోహ చర్యలపై, చట్టసభల్లో వారు చేసిన జుగుప్సాకర వ్యవహార శైలిపై, శాంతిభద్రత వైఫల్యాలపై ప్రజలు విసుగుచెందారని పవన్ పేర్కొన్నారు. “అభివృద్ధికి తావులేకుండా చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చడంతో... ప్రజలు అనుభవం కలిగిన, భావితరాల భవిష్యత్ గురించి ఆలోచించే నేతల కూడిన కూటమిపై నమ్మకం ఉంచారు. దాని ఫలితమే 94 శాతం విజయంతో 175కి 164 స్థానాలను ఎన్డీయే కూటమికి లభించాయి. అదే సమయంలో... జనసేన పార్టీ 100 శాతం స్ట్రయిక్ రేట్ తో... పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో ఓటమి అనేది లేకుండా అన్నింటినీ గెలుచుకుంది. ప్రజలు అందించిన ఈ విజయాన్ని బాధ్యతగా

(మిగతా 2వ పేజీలో)

## నాలుగు పథకాలకు

# ఏటా రూ.45 వేల కోట్లు

- బీఆర్ఎస్ గత పదేళ్లలో చేసి ఉంటే.. మాకు పని ఉండేదే కాదు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





# కన్నులపండువగా రిపబ్లిక్ డే వేడుకలు

- సైనిక పాటవం చాటిన అత్యాధునిక క్షిపణులు, యుద్ధ విమానాలు
- ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- సంప్రదాయ గుర్రపు బగ్గీలో విచ్చేసిన రాష్ట్రపతి, సుబియాంటో

# డ్యూటీలో వున్నప్పుడే కాదు , రిటైర్ అయ్యాక కూడా అదే దేశ భక్తి చూపించిన మదనపల్లి ఎక్స్ సర్వీస్ మెన్అసోసియేషన్ సభ్యులు





జనసముద్రం న్యూస్, మదనపల్లి, 26 జనవరి 2025: మదనపల్లి టౌన్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏదురుగ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ సభ్యులు గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథి గా స్తానిక ఎమ్మెల్యే గారు ఎం సాజహాన్ బాషా గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దలు స్వతంత్ర సమరయోదుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కంట్రీ సేఫ్టీ లో ఆర్మీ సైనికుల త్యాగాలను మరువలేనివి మరియు వెలకట్టలేనివి అని కొనియాడాడు.

# మార్చిలోగా అర్హులందరికీ పథకాలు అమలు: సీఎం రేవంత్

ఒక్క కలం పోటుతో రద్దుచేశారు. నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్..సోనియాగాంధీ నేతృత్వంలో రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసి చూపారు. ఇదే వారసత్వాన్ని కొనసాగిస్తూ గత ఆగస్టు 15 నుంచి 25.50 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం..'అని సీఎం పేర్కొన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల పథకాలను ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

### మా కొడంగల్ బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు కావద్దా?

'కాంగ్రెస్ పాలనలో 2004%–%2014 వరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించాం. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే వైఎస్సార్ గుర్తొస్తారు. రాష్ట్రవ్యాప్తంగా కొడంగల్ నియోజకవర్గంలోనే అత్యధికంగా 36 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తే కేసీఆర్‌కు కడుపుమండి సీబీ సీఐడీ విచారణ చేయించారు. కేసీఆర్ చెప్పిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఏ ఊరిలోనైనా వచ్చాయా? పదేళ్ల కేసీఆర్ పాలనలో ఊరికో కోడి, ఇంటికో ఈక కూడా ఇవ్వలేదు. మేం రానున్న నాలుగేళ్లలో ఒక్క కొడంగల్ నియోజకవర్గంలోనే 15 నుంచి 20 వేల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తాం. కొడంగల్‌లో పరిశ్రమలు పెడతామంటే కేసీఆర్ మనుషులు అడ్డుపడుతున్నారు. అధికారులపై దాడులు చేయించి చంపాలని చూస్తారా? మా కొడంగల్ బిడ్డలు ఎప్పటికీ బస్టాండుల్లో లుంగీలు కట్టుకుని ఖాళీగా ఉండాలా? డాక్టర్లు, ఇంజనీర్లు కావద్దా?..' అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

### ప్రజాపాలనలో ఎవరైనా ప్రజల వద్దకే వస్తారు

'ప్రతి ఆరునెలలకు ఒకసారి గ్రామాలకు అధికారులు రావడం ఎప్పుడైనా చూశారా? కలెక్టర్, ఆర్డీఓ, ఎమ్మార్వో ఎప్పుడైనా గ్రామాలకు వచ్చారా? కానీ మా హయాంలో ఇప్పటివరకు మూడుసార్లు అధికారులు ప్రజల దగ్గరకు వచ్చారు. గతంలో ఫాంహౌస్, గడీలకే పరిమితమైన పాలనను మేం ప్రజల మధ్యకు తెచ్చాం. ప్రజాపాలనలో ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి అయినా సరే..ప్రజల వద్దకే వస్తారు..'అని రేవంత్ పేర్కొన్నారు.

### ప్రతిపక్ష నేతగా బాధ్యత లేకపోతే పదవి ఎందుకు?

'గత 13 నెలల్లో ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ఒక్కసారైనా శాసనసభకు వచ్చాడా? సర్పంచ్ కొన్నిరోజులు లేకపోతేనే ఊరు విడవమని అంటరు. అలాంటిది ఆయన్ను ఏమనాలి? ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యత లేదా? అలాంటప్పుడు ఆ పదవి ఎందుకు? అధికారం ఉంటే కొల్లగొడతారు కానీ ప్రతిపక్ష బాధ్యత వద్దు. కేసీఆర్ మేధావినని, 80 వేల పుస్తకాలు చదివానని చెప్తడు. కొడుకేమో అమెరికాలో చదువుకున్నా అంటడు. కానీ ప్రజలకు



రేషన్‌కార్డులివ్వాలన్న జానం లేదు. పదేళ్లలో ఒక్కరికీ రేషన్‌కార్డు ఇవ్వలేదు. ప్రాజెక్టులు పూర్తిచేయలేదు..'అని సీఎం విమర్శించారు.

### 12,861 గ్రామసభలు, 3,487 వార్డు సభలు: సీఎస్

బడుగు, బలహీన వర్గాల కోసం ఒకే రోజున నాలుగు పథకాలను ప్రారంభించడం సంతోషకరమని సీఎస్ శాంతికుమారి అన్నారు. రాష్ట్రంలో 12,861 గ్రామసభలు, 3,487 వార్డు సభలను నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో సీఎంఓ కార్యదర్శి మాణిక్యరాజ్, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యేలు ఫర్ణికారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మీలా దోచుకోవడంలో పోటీపడం

'కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు తిరుపతిరెడ్డి అన్న ఎప్పుడూ అండగా ఉంటడు. పదవి ఉన్నా లేకపోయినా ఏ ఇంట్లో ఇబ్బంది ఉన్నా చూసుకుంటడు. ఆయనకు ఏ పదవి ఉన్నదని కేటీఆర్ అంటున్నడు. మీ ఇంట్లో అందరూ పదవులు తీసుకున్నరు. మేం ఏ పదవీ తీసుకోకుండా ప్రజలకు సేవ చేస్తే తప్పు పడుతున్నరు. పదవులు తీసుకొని కుటుంబమంతా దోచుకోవడం తప్పా?.. ఏ పదవులూ తీసుకోకుండా సేవ చేయడం తప్పా?. మీలా దోచుకోవడంలో పోటీపడం. మీకు మాకు తేడా ఉంది. మాది దోచుకునే కుటుంబం కాదు..' అని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# గర్వించేలా గణతంత్రం

**కన్నులపండువగా రిపబ్లిక్ డే వేడుకలు**

**సైనిక పాటవం చాటిన అత్యాధునిక క్షిపణులు, యుద్ధ విమానాలు**

**ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు**

**సంప్రదాయ గుర్రపు బగ్గీలో విచ్చేసిన రాష్ట్రపతి, సుబియాంటో**



న్యూఢిల్లీ: భారత సైనిక శక్తిని, ఆయుధ పాటవాన్ని, సాంస్కృతి వైభవాన్ని ప్రదర్శిస్తూ 76వ గణతంత్ర వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. అత్యాధునిక క్షిపణులు, యుద్ధ విమానాల ప్రదర్శన, జవాన్ల కవాతు దేశమంతా గర్వంతో ఉప్పొంగేలా సాగాయి. 'సశక్త్ ఔర్ సురక్షిత్' పేరిట తొలిసారి ప్రదర్శించిన త్రివిధ దళాల ఉమ్మడి శకటం ఆకట్టుకుంది. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఆదివారం జరిగిన ఉత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, త్రివిధ దళాధిపతులు, ప్రముఖుల పాల్గొన్నారు. ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో కలిసి రాష్ట్రపతి సంప్రదాయ బగ్గీలో కర్తవ్యపథ్‌కు చేరుకున్నారు. త్రివిధ దళాల సైనికులు ఆమెకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ ప్రారంభమైంది. మొదట లెఫ్టినెంట్ అహన్‌కుమార్ నేతృత్వంలో 61 కావల్రీ సైనిక బృందం ముందుకు సాగింది. జాట్ రెజిమెంట్, గర్వాల్ రైఫిల్స్, మహర్ రెజిమెంట్, జమ్మూకశ్మీర్ రైఫిల్స్ రెజిమెంట్ వంటి దళాల కవాతు ఆకట్టుకుంది. దేశాభివృద్ధిని, ప్రజల సంక్షేమం, సాధికారతను కళ్లకు కడుతూ పలు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 'స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్' థీమ్‌తో 31 శకటాలను ప్రదర్శించారు. వైమానిక దళానికి చెందిన 40 యుద్ధ విమానాలు, హెలికాప్టర్ల విన్యాసాలు ఆహూతులను అలరించాయి. రిపబ్లిక్ డే పరేడ్‌కు ప్రముఖులు సహా 10 వేల మంది ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. వీరిలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, విపత్తు సహాయక చర్యల సిబ్బంది, ఆశా వర్కర్లు, పారా ఒలింపిక్ అథ్లెట్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కృషి సఖీలు, ఉద్యోగ్ సఖీలు తదితరులు ఉన్నారు. పలు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, రోడ్డు నిర్మాణ కార్మికులు, పేటెంట్ హోల్డర్లు, స్టార్టప్ కంపెనీల ప్రతినిధులను ఈసారి ప్రత్యేకంగా ఆహ్వానించారు. వీరంతా జాతీయ యుద్ధ స్మారకం, పీఎం సంగ్రహాలయ్ తదితర కట్టడాలను సైతం సందర్శించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆనవాయితీ ప్రకారం రాష్ట్రపతి నిలయంలో ఆదివారం రాత్రి 'ఎట్ హోమ్' కార్యక్రమం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండొనేసియా అధ్యక్షుడు సుబియాంటో గౌరవార్థం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విందు ఇచ్చారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. విందు ఆసాంతం సరదా సరదాగా సాగింది. తనకు భారతీయ మూలాలున్నాయని ఈ సందర్భంగా సుబియాంటో చెప్పారు. "కొన్ని వారాల క్రితమే జెనెటిక్ సీక్వెన్సింగ్, డీఎన్ఏ పరీక్షలు చేయించుకున్నా. నాలో ఇండియన్ డీఎన్ఏ ఉన్నట్లు తేలింది. భారతీయ సంగీతం విన్నప్పుడల్లా నేను డ్యాన్స్ చేస్తానని అందరికీ తెలుసు. నాలోని ఇండియన్ జీన్స్‌లోనే భారతీయ సంగీతం, నృత్యం దాగున్నాయి" అని సుబియాంటో చెప్పడంతో అతిథులంతా హాయిగా నవ్వేశారు. తమ భాషలో చాలా భాగం సంస్కృతం నుంచే వచ్చిందిన సుబియాంటో ఈ సందర్భంగా అన్నారు. తమ దేశంలో పేర్లు చాలావరకు సంస్కృతంలోనే ఉంటాయని చెప్పారు.

# తడిబట్టలతో రా.. నేనూ వస్తా

నీటిపారుదల శాఖ మంత్రిగా తాను రాత్రింబవళ్లు అక్కడే పడుకొని రూ.నాలుగు వేల కోట్లు ఖర్చు చేసి 6.5 లక్షల ఎకరాలకు సాగునీళ్లు అందించామని, కేసీఆర్ హయాంలో జిల్లాకు కృష్ణా జలాలను పారించామని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాను ఎండబెట్టింది, అన్యాయం చేసింది కాంగ్రెస్, టీడీపీలేనని విమర్శించారు. సీఎంగా నోరు పెద్దగా చేసుకొని అబద్ధాలు మాట్లాడితే నిజం అవుతుందా? అని నిలదీశారు.

### దరఖాస్తు లేకుండా రైతుబంధు ఇచ్చినం

రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి దరఖాస్తు తీసుకొకుండా 11 విడతల్లో 69.5 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చామని హరీశ్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెద్దలకు తొలగించి అసలైన వారికే ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయంలో 69.5 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి 70 లక్షల మంది ఎలా వచ్చారని నిలదీశారు. పేద ప్రజల ఉసురు తీస్తూ దరఖాస్తులు చేయించుకుంటున్నరని, బీఆర్ఎస్ హయాంలో 57 ఏండ్లకే పింఛన్లు ఇచ్చి చూపించామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి నిద్రలో కూడా కేసీఆర్‌నే తలుచుకుంటున్నారని, కేసీఆర్‌లా పనిచేయడం ఆయనకు చేతకాదని దుయ్యబట్టారు. రేవంత్‌కు చేతకాకపోవడానికి పరాకాష్ట, అసమర్థతకు నిదర్శనం ఏడాదిలో ఒక్క పథకాన్ని కూడా అమలుచేయలేకపోవడమేనని మండిపడ్డారు. వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా పథకం విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి మాటలు నమ్మాలో, మంత్రి సీతక్క మాటలు నమ్మాలో తెలియని పరిస్థితి నెలకొన్నదని ఎద్దేవా చేశారు. షరతులు, కోతలతో ప్రజా ప్రభుత్వం కూలీలను కూడా మోసం చేస్తున్నదని దుయ్యబట్టారు.

### డమ్మీ చెక్కులిచ్చిన సీఎం

మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు నవంబర్ 30న రూ.2,700 కోట్ల రుణమాఫీ డమ్మీ చెక్కును సీఎం రేవంత్ ఇచ్చారని, సీఎం ఇచ్చిన చెక్కు పాస్ కాకపోతే ఆయనకు ఆ కుర్చీలో కూర్చునే అర్హత లేదని, వెంటనే డమ్మీ చెక్కును పాస్ చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా రూ.21వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నదని విమర్శించారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఒక గ్రామంలో 183 మందికే రుణమాఫీ అయిందని చెప్తుంటే, అందరికి అయిందని సీఎం చెప్తున్నారని దుయ్యబట్టారు. అబద్ధపు పునాదులపై అధికారంలోకి వచ్చి సీఎం కుర్చీ పరువు తీస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని చెప్పి, నేడు రూ.6 వేలు ఖాతాలో వేస్తున్నరని, ప్రతి రైతుకు ఎకరాకు రూ.9 వేలు బాకీ పడిందని వివరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, నాయకులను రైతుబంధుపై నిలదీయాలని రైతులకు పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక పిల్లర్ కూలితే ప్రాజెక్టు కూలినట్టు అబద్ధాలు చెప్పారని విమర్శించారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం నుంచే మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మకు నీళ్లు వచ్చాయని, వాటి నుంచే 20 టీఎంసీలు హైదరాబాద్‌కు, 5 టీఎంసీలు మూసీకి తీసుకుపోతామంటున్నారని చెప్పారు.

# జనసేన పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక సందేశం

భావిస్తున్నాం. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో... కేంద్రం సహాయసహకారాలతో చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల కాలంలో రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. మారుమూల గ్రామాల్లో సైతం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. 5 కోట్ల మంది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని, యువతకు పాతికేళ్ల భవిష్యత్తు అందించాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. ఇటువంటి పరిస్థితుల్లో కూటమిలోని మూడు పార్టీల శ్రేణులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అనవసరమైన వివాదాల జోలికి, విభేదాల జోలికి వెళ్లవద్దు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలపై, కూటమి అంతర్గత విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలు వెల్లడించవద్దు, బహిరంగంగా చర్చించవద్దు. నేను ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదు, ఇక ముందు కూడా అలాంటి రాజకీయాలు చేయను. నాకు తెలిసింది కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడవడం, నేను పుట్టిన నేలను అభివృద్ధి చేయడం మాత్రమే. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి కూటమి ఔన్నత్యాన్ని అర్థం చేసుకుని మనస్ఫూర్తిగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మార్చి 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ భవిష్యత్ లక్ష్యాల గురించి సమగ్రంగా చర్చించుకుందాం" అంటూ పవన్ కల్యాణ్ తన లేఖలో పేర్కొన్నారు.



# 4 పథకాలకు ఏటా రూ.45 వేల కోట్లు

**బీఆర్ఎస్ గత పదేళ్లలో చేసి ఉంటే.. మాకు పని ఉండేదే కాదు**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

కొణిజర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతుభరోసా పథకాలకు ఏటా రూ.45 వేల కోట్లు వెచ్చిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఖర్చుకు వెరవకుండా సంక్షేమ పథకాల అమలులో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్నగోపతిలో ఆదివారం ఆయన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. ఇటీవల గ్రామసభల్లో లక్షలాది దరఖాస్తులు అందగా, వాటిని క్రోడీకరించి ప్రతీ నిరుపేదకు లబ్ధి జరగాలనే లక్ష్యంగా రాష్ట్రంలోని 66 మండలాల్లో ఒక్కో గ్రామంలో లాంఛనంగా పథకాలు ప్రారంభించామని తెలిపారు. దీనిపై బురదజల్లే యత్నం చేస్తూ 'ఎక్స్'లో పోస్టులు పెట్టిన మాజీమంత్రి కేటీఆర్ సంక్షేమ పథకాల ప్రవాహంలో కొట్టుకుపోవడం ఖాయమని చెప్పారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసి ఉంటే.. ఇప్పుడు త మకు పని ఉండేది కాదని భట్టి తెలిపారు. రాుష్ట్రయిలో ఇల్లు లేని ప్రతీ నిరుపేదకు గూడు కల్పించే వరకు పథకం కొనసాగుతుందని, రాబోయే ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల రుణాలు ఇస్తామని భట్టి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## హీరో రవితేజ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాగేంద్ర

జనసముద్రంన్యూస్, జనవరి 26, మాచర్ల.

సినీ హీరో రవితేజ జన్మదినం సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రవితేజ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర తన హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వశక్తితో చిన్న నటుడు సినీ రంగప్రవేశం చేసి పెద్ద హీరో గా రాణించిన వ్యక్తి రవితేజ అని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని నాగేంద్ర అన్నారు.



## శ్రీరాంపురం తండా ఎంపీపి స్కూల్ లో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

జనసముద్రంన్యూస్, జనవరి 26, వెల్దుర్తి.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురంతండా గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో టీడీపీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం గురించి వివరించటం జరిగింది. విద్యార్థులచే జెండా వందనం, జాతీయ గీతాలాపన గావించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## చిట్లూరు సచివాలయం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రామాపురం జనసముద్రం న్యూస్ జనవరి 26

రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం, చిట్లూరు గ్రామంలో. సచివాలయం దగ్గర. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెండా పతాక ఆవిష్కరణ రామాపురం మండలం తెలుగుదేశం యువ నాయకులు గాలివీటి సురేందర్ రెడ్డి నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి మార్పురి చెన్న కృష్ణారెడ్డి గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విజయవంతం చేయడం జరిగింది ఈ సందర్భంగా గాలివీటి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మనకు స్వాతంత్రం కోసం పోరాడిన ఎంతోమంది మహనీయుల పోరాట యోధులు గురించి మాట్లాడడం జరిగింది అలాగే మనము రాయచోటి నియోజకవర్గంలో పేద ప్రజల కోసం రైతుల కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న రాయచోటి నియోజకవర్గం మంత్రివర్యులు రాముడన్న చేస్తున్న మంచి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని మనకు చేతనైతే మనము కూడా ప్రజలకోసమైతేనేమి పేదల కోసమైతేనే మంచి కోసం పోరాడుదాం అని తెలియజేశారుఈ కార్యక్రమంలో టి వి ఎం సి నాయకులు వెంకటరమణ సర్పంచ్ మాజీ సర్పంచులు గ్రామ నాయకులు పాల్గొన్నారు



## 10,11వ వార్డులలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జనసముద్రంన్యూస్, జనవరి 26, మాచర్ల.

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని10%ఁ%11 వార్డు లోని 6వ నెంబర్ సచివాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది వార్డుల సభ్యులు, ఉప్పుతోల్ల చెన్నకేశవులు, పీట్ల రామాంజి, శ్రీను నాయక్,శివ, కోటేశ్వర నాయక్, బత్తుల క్రాంతి కుమార్, వార్డు మహిళా అధ్యక్షురాలు వేముల మంగమ్మ,10వ వార్డు యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర , చల్లా హనుమంతు, దాచేపల్లి సైదులు, అన్నెబోయిన అమర్, ఉప్పుతోళ్ళ వెంకటేశ్వర్లు, షేక్ సైదా మరియు కార్యకర్తలు, అభిమానులు, 63వ బూత్ ఇంచార్జ్ ఎస్ కే జానీ బాషా, 95వ బూతు ఇంచార్జ్ బత్తుల భవాని శంకర్, 94వ బూత్ ఇంచార్జ్ జ్యోతి అంజి, 93వ బూత్ ఇంచార్జ్ సాతులూరి కృష్ణ పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు దక్కడం హర్షించదగ్గ విషయం : కారంపూడి మీడియా సమావేశంలో బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు, పట్టణ టీడీపీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ

జనసముద్రంన్యూస్, జనవరి 26, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.





కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం లభించింది. కళల విభాగంలో నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి ఎంపిక అవ్వడం హర్షించదగ్గ విషయమని బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు కారంపూడి పట్టణ టీడీపీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ అన్నారు. శనివారం అయన మీడియాతో మాట్లాడుతూ కళల విభాగంలో నందమూరి బాలకృష్ణను పద్మభూషణ్ పురస్కారానికి కేంద్రప్రభుత్వం ఎంపిక చేసిందని, ఈ ఎంపిక తెలుగుజాతికి గౌరవం అని అయన అన్నారు. సినిమా పరిశ్రమకు, అలాగే ఆయన చేస్తున్న రాజకీయ, సామాజిక సేవను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఆయనకు ఈ అవార్డు అందించిందని అయన అన్నారు. బాలకృష్ణ కళారంగంలో ఎన్నో గొప్ప పత్రాలు పోషించి నందమూరి తారకరామారావు నట వారసునిగా బాలకృష్ణ సినీరంగంలో అడుగుపెట్టి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని ఆయన నట వారసుడిగా జానపద, సాంఘిక, పౌరాణిక, చారిత్ర వంటి చిత్రాలలో నటించి టాలీవుడ్ చిత్రసీమలో 50 ఏళ్ల నట ప్రస్థానం పూర్తి చేసుకున్నారన్నారు. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం అందుకుని తన వంతు బాధ్యతలు నిర్వహిస్తున్నారని, మరోవైపు సేవారంగంలో బసవతారకం ఇండో అమెరికన్ హాస్పటల్ చైర్మన్గా బాలయ్య సేవలు అందిస్తున్నారని అయన కొనియాడారు. అతి తక్కువ ధరకే క్యాన్సర్ వ్యాధికి చికిత్స అందిస్తూ ఓ హీరోగా, ప్రజా ప్రతినిధిగా తన వంతు బాధ్యతలు నిర్వహిస్తున్నారని అయన అన్నారు. అలాంటి సేవాభావంగల వ్యక్తికి కళరంగంలో కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు అందించడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా అయన అన్నారు. పద్మభూషణ్ పురస్కరానికి ఎంపికైన బాలకృష్ణకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## లక్కిరెడ్డిపల్లి తెదేపా కార్యాలయంలో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**లక్కిరెడ్డిపల్లె మండల ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**

**మువ్వెన్నెల జాతియ జెండాను ఆవిష్కరించిన మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్**





లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ జనవరి 26 లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మధన మోహన్ ఆవిష్కరించి లక్కిరెడ్డిపల్లి మండల ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ స్వతంత్ర అనంతరం మన భారత రాజ్యాంగం మనం గణతంత్ర దినోత్సవంగా 1950 జనవరి 26 నుండి మనం జరుపుకుంటున్నామని దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి పోరాడిన మహనీయులందరినీ ఈ పర్వదినం రోజున స్మరించుకోవడం మనందరికీ బాధ్యతని తెలిపారు. ప్రధానంగా భారత రాజ్యాంగ స్ఫూర్తిని పొందాల్సిన అవసరం ప్రతి భారతీయ పౌరుడికి ఉందని తెలియజేశారు. కుటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణ జరుగుతుందని రాజ్యాంగ పరిరక్షణతోనే దేశానికి ఉజ్వల భవిష్యత్తు అని లక్కిరెడ్డిపల్లి మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్న రాష్ట్ర రవాణా, యువజన%ఁ% క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు అతని సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ గారి సహకారంతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్ కావాలి ఆంజనేయులు,దేవేందర్ రెడ్డి, రవిశంకర్ , ఆర్కే హేమంత్,పక్కిరయ్య సుంకర వెంకటరమణ, వట్టికాల రమణ ,నస్రుద్దీన్,శంకర్,కాంట్రాక్టర్ వెంకటరామరాజు, రైతు శివశంకర్, ఆరిఫ్ డీలర్ అన్వర్, సయ్యద్ మక్షుద్, అహ్మద్, మల్లికార్జున, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మండిపల్లె అభిమానులు పాల్గొన్నారు

## ఎందరో త్యాగధనుల కృషి,ఫలితమే నేటి గణతంత్ర దినోత్సవ వేడుకలు

**లక్కిరెడ్డిపల్లె మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభకాంక్షలు .**

**అన్నమయ్య జిల్లా ఏంపిపి ల సంఘం అధ్యక్షులు మద్ధిరేవుల సుదర్శన్ రెడ్డి**



లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జనవరి 26

ఎందరో త్యాగధనుల కృషి,ఫలితమే నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటు ఉన్నామని అన్నమయ్య జిల్లా ఎంపీపి ల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు పేర్కొన్నారు. మండల ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురేసి త్రివర్ణ పతాకానికీ గౌరవ వందనం చేశారు.అనంతరం ఉర్దూ ఉన్నత పాటశాల, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం,, లక్కిరెడ్డిపల్లె గ్రామపంచాయతీ సచివాలయ కార్యాలయంల లో జాతీయ జెండాను ఎగుర వేసి విద్యార్థుల సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డా.బి.అర్. అంబేత్కర్ అని,రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలను సామాజిక, ఆర్థిక పరంగా చైతన్య వంతులను చేయడానికి అంబేత్కర్ రాజ్యాంగాన్ని భారత దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు చాటి చెప్పారన్నారు..ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రెడ్డెన్నా,ఏం.ఈ .వో.లు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ నరసింహ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు,వార్డు మెంబర్ సైమన్, వైఎస్సార్సీపీ నాయకులు చాన్ బాషా, జాకీర్, సభాపతి నాయుడు,, చేంద్రాయుడు,,నాగేంద్ర బాబు, లక్ష్మీరెడ్డి,,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన గంధం మల్లయ్య

జనసముద్రంన్యూస్, జనవరి 26, వెల్దుర్తి.



వెల్దుర్తి మండల ప్రజలకు, ఎన్డీయే కూటమి నాయకులకు వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభూమి కోసం తమ ధన,మాన ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అని అన్నారు.



## కొత్తపుల్లారెడ్డి గూడెం ఆదర్శ పాఠశాలలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జనసముద్రంన్యూస్, జనవరి 26, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని కొత్త పుల్లారెడ్డి గూడెం లోని ఆంధ్రప్రదేశ్ మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎంపీపీ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ హనుమా నాయక్, వైస్ చైర్మన్ కిరణ్ కుమార్, స్కూల్ హెడ్మాస్టర్, తోటి ఉపాధ్యాయులు, సచివాలయం పంచాయతీ సెక్రటరీ నరేంద్రారెడ్డి , వెల్దుర్తి మండల జనసేన పార్టీ ఉప అధ్యక్షులు కేతావత్ వెంకటేశ్వర్లు నాయక్ , తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బి.వి నాయక్, మల్లు నాయక్, హనుమంతు నాయక్, అమిర్యా నాయక్, రేఖ్యా నాయక్, చిన మంత్రియ నాయక్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రాముడు నాయక్, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కుంభం,గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ**

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.26)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభలు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో యాదాద్రి జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ,మార్కెట్ కమిటీ చైర్మన్,టౌన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రీడర్స్,గ్రంథాలయ సంస్థ అధికారులు స్టాప్ మెంబర్స్,పాల్గొనడం జరిగింది.



## మీదితండా ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.26) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మీది తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి,గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న,అంగన్వాడీ టీచర్ సుజాత,ఆశా వర్కర్ సునీత, స్కూల్ చైర్మన్ అమృత,విడికె జ్యోతి,అంగన్వాడి ఆయా మరియు గ్రామ పెద్దలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత

జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 26: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల జైపూర్ మండలంలో ఎంపికైన గంగిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలను అధికారులు అందజేశారు, ఈ కార్యక్రమంలో జైపూర్ తహసిల్దార్ వనజా రెడ్డి, మండల అభివృద్ధి అధికారి గుర్రం సత్యనారాయణ గౌడ్, జైపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రిక్కుల లక్ష్మీనారాయణ రెడ్డి, శీలం వెంకటేష్, చల్ల విశ్వంభర్ రెడ్డి, రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, పాల మాకుల లింగారెడ్డి, మంతెన లక్ష్మణ్, చందుపట్ల పాపిరెడ్డి, పండుగ రాజన్న పాల్గొన్నారు



## జిట్టా బాలకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం

### సొంత నిధులతో బహుమతుల ప్రధానం చేసిన చింతల సుదర్శన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.26) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల క్రీడా పోటీలలో పాల్గొన్న విజేతలకి తెలంగాణ ఉద్యమ నేత,భువనగిరి ముద్దుబిడ్డ స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి జ్ఞాపకార్థం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం యొక్క ధాత చింతల సుదర్శన్ రెడ్డి మరియు గ్రామ పెద్దల చెతుల మీదుగా ప్రైమరీ మరియు హై స్కూల్ లో అందజేయడం జరిగింది.ఈ యొక్కకార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ జెడ్పిటీసీ భాషబోయిన పెంటయ్య,మాజీ సర్పంచ్ సూర్వి వేణు గౌడ్,గ్రామ సెక్రెటరీ అలివేలు,మాజీ ఉపసర్పంచ్ సాయిలు,తాజా మాజీ ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్,వార్డ్ సభ్యులు వాకిటి సత్యనారాయణ రెడ్డి,కడెం పాండురంగం,దేశం శ్రీకాంత్ గౌడ్,ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి మరియు ఉపాధ్యాయులు,మాజీ హై స్కూల్ చైర్మన్ రాజమల్లేష్,దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు,వివిధ పార్టీల నాయకులు మరియు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..




## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జెండాలను ఆవిష్కరించిన ఎమ్మార్వో,ఎంపీడీవో

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.26)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయం,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాలను ఆవిష్కరించిన ఎమ్మార్వో ఎం.శ్రీధర్,ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసిలు పోట్టోల శ్యామ్ గౌడ్,బాలకృష్ణ గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,గోలి నరేందర్ రెడ్డి,పంజాల పెంటయ్య గౌడ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ ఉప సర్పంచ్ దస్తగిరి,నారగోని మహేష్ గౌడ్,కాసుల మహేష్ గౌడ్,కాసుల రఘునందన్ గౌడ్,ఎండి మోయిన్,కాసుల అజయ్ మరియు సిబ్బంది మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పార్టీ నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానించిన రేషన్ డీలర్స్

### రేషన్ డీలర్లకు సమస్యలను పరిష్కరించాలని

### మంత్రి ఉత్తరం కుమార్ రెడ్డికి వినతి పత్రం..

### యాదాద్రి రేషన్ డీలర్ జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజయ్య

జనసముద్రం న్యూస్ స్టాప్ తెలంగాణ

యాదాద్రి జిల్లా వలిగొండ మండలంలోని నాతళ్ళగూడ%శీ% గ్రామంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌరసరపరాల మంత్రివర్యులు గారిని జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు శ్రీ ఏలగల రాజన్న ఎలక్షన్ ముందు మేనిఫెస్టోలో పెట్టిన గౌరవ వేతనం, కింటల్ కు300 రూపాయలు కమిషన్ ప్రభుత్వం రాంగనే ఇవ్వడం జరుగుతుందని చెప్పిన మాటలను జిల్లారేషన్ డీలర్ల అధ్యక్షులు తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో గౌరవాధ్యక్షులు మన్యం యాదగిరి మరియు బోనగిరి మండల రేషన్ డీలర్ అధ్యక్షులు గంగాదేవి మహేష్ మరియు గణేష్ పాల్గొనడం జరిగింది.

# అట్టహాసంగా ఏకశిలా జూనియర్ కళాశాలల స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్

**దేశం యొక్క బలం దాని ఆయుధాలలో కాదు, యువత జ్ఞానంలో ఉంది.**

**-బి. తిరుపతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మామునూరు**

**విద్యే విత్తనం, విద్యార్థి దేశ భవిష్యత్తును పండించే తోటమాలి.**

**కాసర్ల శ్యామ్ సినీ గేయ రచయిత**

**యువతే మన భవిష్యత్తుకు ఆశాకిరణం**

**-డా.గౌరు తిరుపతి రెడ్డి, చైర్మన్ ఏకశిల విద్యాసంస్థలు**






జనసముద్రం న్యూస్ హనుమకొండ జనవరి26:ఏకశిలా జూనియర్ కళాశాలల వారు సంయుక్తంగా నిర్వహించిన స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్ అంగరంగ వైభవంగా, విజయవంతంగా ఏకశిల ఈ -టెక్నో స్కూల్, పున్నేలు, ఐనవోలు నందు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి. తిరుపతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మామునూరు, కాసర్ల శ్యామ్ , సినీ గేయ రచయిత మరియు గాయకుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించారు.అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మామునూరు, బి. తిరుపతి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి ఎన్నో ఆశలతో ,ఆశయాలతో మిమ్ములని ఉన్నతస్థాయిలో ఉండాలని అనుకుంటారని వారి ఆశలను ఆశయాలను వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలని తెలిపారు . స్వామి వివేకానంద చెప్పినట్లు బాహ్య సౌదర్యం కొనంటే అంత: సౌదర్యం గొప్పదని కావున విలువలతో కూడిన క్రమశిక్షణ జీవితం అవలంబించాలని కోరారు. కాలం విలువ గుర్తించిన వారే విజయ సోఫానాలు పొందుతారని, ఎవరి సమయం వారికి మంచి మంచి అవకాశాలు ఇస్తుంది కానీ, దానిని సద్వినియోగం చేసుకున్న వారే విజేతలుగా నిలుస్తారన్నారు. మనం చేసే కృషిని బట్టే ఫలితాలు ఉంటాయని, కాలంతో యుద్ధం ,కష్టంతో సావాసం చేస్తేనే విజయం నీవశమవుతుందని తెలిపారు. సినీ గేయ రచయిత, గాయకుడు,కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ ఈరోజు మన జీవితం ఎక్కడ మొదలైంది అనేది ముఖ్యం కాదని, మనం ఎంత ఉన్నత స్థాయిలో నిలిచామనేది అనేది ముఖ్యమని, అందరి జీవితాలు ఒకేలా మొదలైతాయని కానీ ఎవరైతే కృషి, పట్టుదల తో ముందుకు వెళ్తారో వారే విజేతలు అవుతారని తెలిపారు. సోమరిగా బతకడం సులభమే కానీ, ఏ రోజైతే తనకు తాను మారుతానని నిర్ణయం తీసుకున్న సమయం కష్టంగానే ఉండవచ్చు కానీ అది మిమ్మల్ని ఉన్నతస్థాయిలో ఉంచుతుందని తెలిపారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని, ఉపాధ్యాయుల సమిష్టి కృషిని, యాజమాన్య ఆశయాలను దృష్టిలో ఉంచుకొని మనసు నియంత్రతో కష్టపడి కాక ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించడమే మాకు ఇచ్చే గొప్ప గురుదక్షిణ అన్నారు. అదేవిధంగా ఏకశిలా విద్యార్థులు అనేక పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలు ఏకశిలా కీర్తి ప్రతిష్టలను జాతీయస్థాయిలో విజయ డంకా మోగించాయనిడంలో అతిశయోక్తి లేదని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం పూర్తి ఫీజు మినహాయింపు ఉంటుందని, అంతేకాక ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, ఐఐటి నీట్ పోటీ పరీక్షల్లో అర్హులైన విద్యార్థులకు నగదు పారితోషికం ప్రకటించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు బేతి కొండల్ రెడ్డి , ముచ్చ జితేందర్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్ ఇ. తిరుపతి రెడ్డి, జి సుధాకర్ రెడ్డి ,ఎస్ రాజిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నలంద విద్యానికేతన్ హైస్కూనందు ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భారత్ లో జాతీయ జెండా వేడుకలు రెండు గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవం**

**కరస్పాండెంట్ ఏఎస్ బాలసుబ్రమణ్యం**



లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జనవరి 26

లక్కిరెడ్డి పల్లెలో స్థానిక నలంద విద్యానికేతన్ హై స్కూల్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా స్కూల్ యాజమాన్యం నిర్వహించారు సెలవు దినం కావడంతో వచ్చినటువంటి పిల్లలకు స్కూల్ కరస్పాండ్ ఏఎస్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ భారత్ లో జాతీయ జెండా పండగలు రెండు జరుగుతాయని వాటిలో ఒకటి స్వాతంత్ర దినోత్సవం రెండవది గణతంత్ర దినోత్సవం అని చెప్పాడు భారతదేశానికి స్వాతంత్రం 15 ఆగస్టు 1947 వచ్చిన అనంతరం 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు అని తెలియజేశాడు మన మొదటి రాష్ట్రపతి డాక్టర్ బి రాజేంద్రప్రసాద్ మన భారత జెండాను ఎగరవేసి ఫిరంగుల సెల్యూట్ ను స్వీకరించడంతోపాటు 1950 జనవరి 26 ను మొదటి గణతంత్ర దినోత్సవం గా ప్రకటించాడు అప్పటినుంచి సాంప్రదాయబద్ధంగా దేశంలోనూ, రాష్ట్రాల్లోనూ, మండలాల్లోనూ, స్కూల్లోనూ వివిధ ప్రభుత్వ ఆఫీసుల దగ్గర జండా వందన కార్యక్రమం జరుగుతోందని తెలియజేశాడు స్కూల్ డైరెక్టర్ ఎం రమణ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా మనకు స్వాతంత్రం వస్తే బిఆర్ అంబేద్కర్ తో పాటు చాలామంది మేధావులు,నాయకులు శ్రమించి రాజ్యాంగాన్ని మనకు అందించారని తెలియజేశాడు మనకు స్వాతంత్రం అందించినటువంటి నాయకులను ఆదర్శంగా తీసుకొని మీరు కూడా వారు చూపిన బాటలో ఆదర్శంగా జీవించాలని, బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించాడు సాంఘిక శాస్త్ర మాస్టర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ మనకు రాజ్యాంగం తయారు చేయడం కోసం దాదాపు మూడు సంవత్సరాలు ( 2 సంవత్సరాల 11 నెల 17 రోజులు ) కాలం పట్టిందని మన రాజ్యాంగం మనకు ఎన్నో హక్కులను కలగజేసిందని ఆకులను మనం సోషల్ పాఠంలో తెలుసుకున్నామని ఆ హక్కులను ఉపయోగించుకుని సమాజంలో ఉన్నత పౌరులుగా ఎదగాలని పిల్లలకు సూచించాడు మన తెలుగువాడైనటువంటి పింగళి వెంకయ్య మన భారత పథకాన్ని ఎరుపు,ఆకుపచ్చ రంగుల తో తయారు చేసిన అనంతరం గాంధీ సూచన మేరకు తెలుపు రంగును కూడా జోడించి రాష్ట్రీయ చిహ్నం హెూదాలో అశోక చక్రానికి చోటు కల్పించి 1947 జూలై 22న నిర్వహించిన భారత రాజ్యాంగ సభ సమావేశంలో భారత జాతీయ జెండాను ఆవిష్కరించారు అని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యంతో పాటు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు జాతీయ జెండాకు వందనం చేసి పిల్లలు సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని మిఠాయిలు పంచుకొని ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు

## లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి కి ప్రశంసా పత్రం



లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జనవరి 26

76వ రిపబ్లిక్ గణతంత్ర దినోత్సవంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ లో సి ఐ గా విధులు నిర్వహిస్తున్న కే కొండారెడ్డి కి ఆదివారం రాయచోటి నగరంలోని పోలీస్ గ్రౌండ్ మైదానంలో గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. లక్కిరెడ్డిపల్లి సర్కిల్ పరిధిలోని శాంతి భద్రత తో పాటు కేసులు పరిష్కారంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను లక్కిరెడ్డిపల్లి సర్కిల్ సీఐ కొండారెడ్డి అభినందిస్తూ ఎస్పీ ,కలెక్టర్ ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా లక్కిరెడ్డిపల్లి జర్నలిస్ట్ సభ్యులు హృదయ పూర్వక శుభాభినందనలు తెలియజేస్తూ మరెన్నో ఇలాంటి ప్రశంసా పత్రాలు అందుకోవాలని కోరుతున్నారు



## ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవం

జనసముద్రం న్యూస్ జనవరి 26 ( ప్యాపిలి )76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా ప్యాపిలి మండలం హుసేనాపురం గ్రామంలో ఉన్న, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,మా సీనియర్ల సహకారంతో, సిద్ధనగట్టు,లాయర్ నాగభూషణ్ రెడ్డి, చంద్ర పల్లి, శ్రీనివాసరాజు, అదే స్కూల్లో పనిచేస్తున్న టీచర్ గోపాల్, వీరి స్ఫూర్తితో 1994-1995 బ్యాచ్ ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవానికి సహకరిస్తున్న టెన్త్ క్లాస్ బ్యాచ్ , అక్కడ పనిచేస్తున్న, హెడ్మాస్టర్, మరియు టీచర్ల సహకారంతో మా మిత్రులందరికీ కలసి జరుపుచున్నాము ఇందుకు సహకరించిన మిత్రులకు ధన్యవాదాలు, అక్కడ ఉన్న పెద్దలు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన రాజ్యాంగం అమలైన దినోత్సవాన్ని సంబరంగా చేసుకుందాం. దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిపిన గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం, అలాగే ఇక్కడ పనిచేస్తున్న, టీచర్ గోపాల్ ని ఉదాహరణగా తీసుకొని, అనేకమంది స్కూల్లో చదివిన వారు ఉద్యోగస్తులుగా సాఫ్ట్వేర్లుగా స్థిరపడడం జరిగింది కనుక పిల్లలందరూ బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, మనం చదువుకున్న స్కూల్ కి మంచి పేరు తేవాలని వచ్చిన వక్తలు మాట్లాడి పిల్లలకి తెలియజేశారు.



## యర్రబాలెం ఎంపీపీ స్కూల్ లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జనసముద్రంన్యూస్, జనవరి 26, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. జెండా ఆవిష్కరణ మరియు జాతీయ గీతాలాపన గావించారు. ఈ వేడుక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాయంకుల శైలజ, విద్యార్థినీ విద్యార్థులు,టీడీపీ నేతలు రాయంకుల కృష్ణ , నాదెండ్ల బ్రహ్మయ్య, రాయంకుల వెంకట్రావు, మొగిలి శ్రీను పాల్గొన్నారు.



## నిఖా వేడుకలో పాల్గొన్న మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జనవరి 26 లక్కిరెడ్డిపల్లి లో పిజీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి డీలర్ అన్వర్ అన్న కుమార్తె నిఖా వేడుకకు హాజరైన మాజీ ఏపిఐఐసి చైర్మన్ ఎర్రగుడిచంద్రశేఖర్ రెడ్డి మరియు లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ లు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు డీలర్ అన్వర్ తో పాటు సయ్యద్ మసూద్, రవిశంకర్, అహ్మద్ భాషా, శివాజీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆందోళనలో శ్రీ ఆంజనేయ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చింతలపూడి




జనసముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 26 చింతలపూడిలో సుమారుగా 100 నుంచే 160 లారీలు ఉన్నాయి ఖరీఫ్ సీజన్లో 2024-2025 సంవత్సరం ప్రభుత్వం ఆదేశాలు మేరకు , ప్రతి లారీ ఓనర్ ధాన్యం రవాణా చేయటం జరిగింది, ప్రతి లారీ ఓనర్ వారి సొంత డబ్బులతో డీజిల్ ఆయిలు మరియు లోడింగ్ -అన్లోడింగ్ హమాలీ చార్జెస్ వారి సొంత డబ్బులు చెల్లించారు ప్రభుత్వం నుంచి ఎలాంటి రూపాయి తీసుకోకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం రవాణా చేసాము, అలాగే జిల్లా యంత్రాంగం సివిల్ సప్లై , ఆర్టీవో అధికారులు మరియు అగ్రికల్చర్ -ఎమ్మార్వో పరివేక్షణలో మేము రవాణా చేసి ఉన్నాము.కానీ సివిల్ సప్లై అధికారులు కానీ ప్రభుత్వం కానీ లారీ లారీ ఓనర్లకు ఇప్పటివరకు ఎలాంటి రవాణా చార్జీలు చెల్లించలేదు, ధాన్యం రవాణా చేసిన డబ్బులు అందక నెలవారీ ఇన్స్టాల్మెంట్లు కట్టలేక డ్రైవర్లకు జీతాలు ఇవ్వలేక లారీ ఓనర్ల ఇళ్లల్లో సంక్రాంతి పండుగ తెలియని పరిస్థితి నెలకొంది, ఇప్పుడు మరియు జనవరి నెల రోడ్ టాక్స్ కట్టాలి ఒకొక లారీకి 10000 వేల రూపాయలు రోడ్ టాక్స్ కట్టాల్సిన పరిస్థితి , ఏం చేయాలో తెలియక లారీ ఓనర్లు సతమతమవుతున్నారు, కొంతమంది మధ్యధరగతి లారీ ఓనర్లు లారీలు కనిపించకుండా ఫైనాన్స్ వారు తీసుకెళ్తారని దాచుకున్న పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మరియు సివిల్ సప్లైస్ డిపార్ట్మెంట్ లారీ ఓనర్లపై కనికరం చూపి ధాన్యం రవాణా చేసిన చార్జీలను త్వరగా చెల్లించాలని కోరుకుంటున్నాం లేని పక్షాన లారీ ఓనర్లు కుటుంబాలతో కలెక్టరేట్ ని ముట్టడించి మా ఆవేదన జిల్లా అంతట ఎత్తపర్చుకుంటాం అని శ్రీ ఆంజనేయ లారీ ఓనర్స్ వెల్ఫర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉక్కుర్తి నాగేశ్వరావు, వైస్ ప్రెసిడెంట్ రమణ, సెక్రెటరీ తొమ్మెంద్రు శీను, జాయింట్ సెక్రెటరీ మోరంపూడి శ్రీను, ట్రెజరర్ ఉయ్యూరి చంద్రశేఖర్ తదితరులు తెలియజేశారు.

# శ్రీకృష్ణ యాదవ సంఘం కువైట్ అండ్ ఇండియా వారి గొప్ప అన్నదానం

## 8,వ వార్షికోత్సవం సందర్భంగా



రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జనవరి 26 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు పట్టణము నందు శ్రీకృష్ణ యాదవ సంఘం కార్యాలయం బృందం శ్రీకృష్ణ యాదవ సంఘం కువైట్ అండ్ ఇండియా వారి సహకారంతో ఫౌండర్స్ బిల్లా రమేష్ యాదవ్, బోటి రాజా యాదవ్, నాగినేని సురేష్ యాదవ్, మరియు అధ్యక్షులు నాగినేని రమణయ్య యాదవ్ ఉపాధ్యక్షులు తలపుల లక్ష్మీనరసయ్య యాదవ్, కోశాధికారి పాలెం ప్రసాద్ యాదవ్ అకౌంటెంట్ పదమల నరేంద్ర యాదవ్, కార్యదర్శి నాగబోయిన శ్రీనివాసులు యాదవ్ ఉప కార్యదర్శి అంజిమేటి శ్రీను యాదవ్ కార్యనిర్వాహకులు నూతన శంకర్ యాదవ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ కోడి రాజేష్ యాదవ్ అలాగే గౌరవ సలహాదారులు కావేటి చంద్ర యాదవ్ బజారు సుబ్రహ్మణ్యం యాదవ్ పోకల సుధాకర్ యాదవ్, ఉమ్మక నాగరాజు యాదవ్, మాకరాజు వెంకట యాదవ్ ఆఫీసు ఇన్చార్జి గంగాదేవి వెంకటసుబ్బయ్య యాదవ్, అలాగే ఐదు మండలాల మండల అధ్యక్షులు రైల్వే కోడూరు మండలం అధ్యక్షులు బుర్రు నాగరాజు యాదవ్ డబ్బి సూరి యాదవ్ మల్లెల సురేష్ యాదవ్ మజ్జిగ రాము యాదవ్ గంగా దేవి రెడ్డయ్య యాదవ్ ఓబులవారిపల్లి మండలం అధ్యక్షులు ముదినేని చంగల్ రాయుడు యాదవ్, బత్తల వినోద్ యాదవ్, గుండు బోయిన విజయ్ యాదవ్, బుల్లి మేకల రామాంజనేయులు యాదవ్, మేకల కోటేశ్వర యాదవ్, చిట్వేలి మండలం అధ్యక్షులు ఆనంగి చంద్ర యాదవ్, వీరబోయిన నాగరాజు యాదవ్, కొత్తపల్లి రమణ యాదవ్, గోగుల రమేష్ యాదవ్,, పెనగలూరు మండలం అధ్యక్షులు నూతేటి శంకర్ యాదవ్, ఇరగబోయిన ఈశ్వర యాదవ్, ఇరగబోయిన రమణ యాదవ్, మిరియం ఆవులయ్య యాదవ్, పెనగలూరు మండలం అధ్యక్షులు కావేటి పెంచలయ్య యాదవ్, బుర్రు వెంకటేష్ యాదవ్, నక్క రామచంద్రయ్య యాదవ్, అంజిమేటి సుబ్రహ్మణ్యం యాదవ్ రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఐదు మండలాల మండల అధ్యక్షులు మరియు సభ్యులు వారందరి ద్వారా శ్రీకృష్ణ యాదవ సంఘం కువైట్ అండ్ ఇండియా వారి సహాయముతో ఫౌండర్స్ బిల్లా రమేష్ యాదవ్ బోటి రాజా యాదవ్ నాగినేని సురేష్ యాదవ్ వారందరి సహాయ సహకారాలతో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో అద్భుతమైన మహా గొప్ప అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం మరియు రాత్రి ప్రత్యేకమైన అద్భుతంగా కొనసాగింది ఆశ్రమం సందర్శించిన శ్రీకృష్ణ యాదవ సంఘం వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం అలాగే ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణ యాదవ సంఘం ఎనిమిదో వార్షికోత్సవం మహా అద్భుతంగా జీవనజ్యోతి ఆనంద నిలయం నందు జరిపించడం శ్రీకృష్ణ యాదవ్ సంఘం వారికి ఎనిమిదవ వార్షికోత్సవం పేదల ఆకలి తీరుస్తూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో జరిపించడం ఓ అద్భుత కార్యక్రమమని శ్రీకృష్ణ యాదవ సంఘం దినదిన అభివృద్ధి చెందాలని శ్రీ కృష్ణ యాదవ సంఘం కువైట్ అండ్ ఇండియా బృందానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమ బృందం.



# కురుమ సంఘం ఆధ్వర్యంలో వరద పాశం

జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 26 : (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి , కూరెల్ల శివారు ప్రాంతంలోని శ్రీ ప్రతాప రుద్ర సింగరయ్య లక్ష్మీనరసింహస్వామి వద్దగల రాతిబండ పై వరద పాశం వేడుకను ఆదివారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం పుష్య బహుళ అమావాస్య రోజున జాతర పురస్కరించుకొని ఈ సంవత్సరం జనవరి 29 జరిగే సింగరేజాతర సందర్భంగా ముందస్తుగా ప్రతి ఏడు లాగే ఈ సంవత్సరం కూడా ఆనవాయితీగా వరద పాశం కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులు కురుమ సంఘం నాయకులు నిర్వహించారు. ఆదివారం తంగళ్ళపల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ప్రతాపరుద్ర సింగరాయ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి గండ దీపం వరద పాశం నైవేద్యం సమర్పించడం జరిగింది.శ్రీ ప్రతాప రుద్ర సింగరాయ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని సమస్త ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని గొర్రెలు మేకలు పశువులు రోగాల బారిన పడకుండా పశు సంపదవృద్ధి చెందాలని సమిష్టిగా స్వామివారిని ప్రార్థించి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. జాతర ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలని కోరుకున్నట్లు సంఘం నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు నాయకులు సంఘం సభ్యులు గొర్ల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్న తెలంగాణ

## రైతు భరోసా,ఇందిరమ్మఇండ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ సలహాదారు కేశవరావు కలెక్టర్ గౌతం,నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.26)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మండలం ఘణపురం గ్రామంలో రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభం.ముఖ్యఅతిధులుగా హాజరైన ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు,మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ,నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,మాజీ ఎంపీ కే.కేశవరావు అన్నారు.ఆదివారం రోజు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల అమలు ప్రక్రియను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపాలిటీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సాంకేతిక అధికారి అవార్డు అందుకున్న నాగరాజు

మడకశిర ఇన్చార్జ్ జన సముద్రం దినపత్రిక జనవరి 26

గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేయగా జిల్లాలోని మడకశిర నియోజకవర్గం అగలి మండలం సెరికల్చర్ సాంకేతిక అధికారిగా పనిచేస్తు ఎల్లవేళల రైతులకు అందుబాటులో ఉండి మల్బరీ రైతులకు మంచి దిగుబడి అందించే విధంగా అవగాహన కల్పిస్తూ సెరికల్చర్ సాంకేతిక అధికారిగా ఉన్న నాగరాజు కు ఉత్తమ సాంకేతిక అధికారి అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది,ఈ అవార్డు అందుకున్న అధికారి నాగరాజు కు నియోజకవర్గంలోని తోటి అధికారులు రైతులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.





## పొగురూరు లో 76 వ గణతంత్ర దినోత్సవం

జనసముద్రం న్యూస్ జనవరి 26 ( పామిడి రూరల్ )

76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా పామిడి మండలం పొగురూరు గ్రామంలో ఉన్న, ప్రైమరీ స్కూల్ నందు స్కూల్ చైర్మన్ టీచర్లు పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ ముసల్ రెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇక్కడ వచ్చిన పెద్దలు,మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన రాజ్యాంగం అమలైన దినోత్సవాన్ని సంబరంగా చేసుకుందాం. దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిపిన గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం, అలాగే ఇక్కడ పనిచేస్తున్న, వారు స్కూల్లో చదివిన వారు ఉద్యోగస్తులుగా సాఫ్ట్వేర్లుగా సిరపడడం జరిగింది కనుక పిల్లలందరూ బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, మనం చదువుకున్న స్కూల్ కి మంచి పేరు తేవాలని వచ్చిన వక్తలు మాట్లాది పిల్లలకి తెలియజేశారు.



## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండలం చిట్యాలపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంజూరు పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిలో భాగంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మండలంలోని చిట్యాలపల్లిలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంజూరు పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న నాలుగేళ్లతో పాటు, మరో ఐదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేస్తూ గ్రామాల్లో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, వారు మాత్రం పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అలాగే ఒక్క ఇళ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. అబద్ధపు ప్రచారం చేసే వారిని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పెద్ద కొడుకునై సంక్షేమ పథకాలు వారి గడపలకు చేరవేర్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లాస్థాయి అధికారులతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రిపబ్లిక్ డే సందర్భంగా భారత ప్రభుత్వం అనేకమంది ప్రముఖులకు పద్మ అవార్డులు ప్రకటించడం హర్షనీయపరిణామమే. పద్మ అవార్డులు పొందిన వారందరికీ హార్దిక శుభాకాంక్షలు.




జనసముద్ర%శీ%జనవరి 26 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. ఈ సందర్భంగా తెలుగువారి అభిమాన కథానాయకుడు, ఆరాధ్య నేతస్వర్గీయ ఎన్టీఆర్ గారికి భారతరత్న ప్రకటించకపోవడంతో20 కోట్లమంది తెలుగువారు తీవ్రఆవేదన చెందుతున్నారు ఉభయ తెలుగు రాష్ట్రాలలో పండిత, పామరులు, మహిళా శిరోమణులుఏనోట విన్నా అందరిదీ ఒక్కటే మాట, పేద ప్రజల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కోట్లాదిమంది తెలుగువారి ఆత్మగౌర వాలకు పునాదివేసి తెలుగువారి ప్రతిష్టను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన మహనీయుడు ఆంధ్రప్రదేశ్ పూర్వ ముఖ్యమంత్రి స్వర్గీయడాక్టర్ ఎన్టీ రామారావు గారికి భారత అత్యున్నత గౌరవ పురస్కారమైన.. భారతరత్న. ప్రకటించి స్వర్గీయ ఎన్.టి. రామా రావు గారిని భారతరత్నతో సత్కరిం చి ఉంటే తెలుగు ప్రజల గౌరవప్రతిష్టలు హిమాలయ శిఖరాల ఎత్తులో ఎగురుతుం దేవని ఎన్టీఆర్ అభిమానులు పేర్కొంటున్నారు. భారత రాజకీయాల లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి ఆర్థికంగా వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు, మహిళా మణులకు చట్టసభలలో, కేంద్ర రాష్ట్ర మంత్రివర్గాలలో సముచిత స్థానం కల్పించిన భారత ప్రజానేత స్వర్గీయ ఎన్. టి. రామారావు గారికి భారత అత్యున్నత గౌరవ పురస్కారమైన భారతరత్న బిరుదునిచ్చి సత్కరించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ ప్రచార కార్యదర్శి బుక్కపట్నం. రామాచార్యులు తెలియజేశారు.

## వివిధ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



జనసముద్రం న్యూస్,పినపాక, జనవరి 26.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ, అటవీ, పోలీస్, అగ్నిమాపక, ఐకెపి, మండల వనరుల కేంద్రం, పిఎసిఎస్ ఇతర శాఖల కార్యాలయాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు పినపాక మండల ప్రత్యేక అధికారి ఏడిఏ తాతారావు పాల్గొనగా తాసిల్దార్ అద్దంకి నరేష్ జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విభజించు - పాలించు అనే విధానం ద్వారా భారతదేశంలోకి ఆంగ్లేయులు చొచ్చుకు వచ్చి తమ పాలనను కొనసాగిస్తున్న క్రమంలో, రెండు శతాబ్దాలకు పైగా భారతీయులు సుదీర్ఘ పోరాటం తర్వాత భరతమాతకు 1947లో విముక్తి లభించిందని, స్వాతంత్ర%శీ% తరువాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న అవతరించడం జరిగిందని అన్నారు. వేడుకలను జరుపుకోవడమే కాకుండా గణతంత్ర దినోత్సవం అంటే ఏమిటి,రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు తెలుసుకోవడమే కాకుండా మన బాధ్యతలను కూడా విస్మరించకూడదని, స్వాతంత్ర పోరాట ఫలాలను ప్రతి ఒక్కరు పొందాలని, సమాజంలో ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా మెలగాలని అన్నారు.ఈ వేడుకల్లో వివిధ శాఖల అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడే ముటుకూరు ఆంధ్ర ఇవాంజిలికల్ క్రీస్తు లూధరన్ దేవాలయం నాలుగోవ వార్షికోత్సవం

జనసముద్రంన్యూస్, జనవరి 26, దుర్గి. ది 27-01-2025 న పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ముటకూరు గ్రామంలోని ముటుకూరు ఆంధ్రా ఇ ఇవాంజిలికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం యొక్క నాలుగో వార్షికోత్సవం జరుగుతుందని చర్చి పాస్టర్, ఎక్స్ ఎక్టింగ్ బిషప్ వెస్ట్ గుంటూరు సినడ్ రెవరెండ్ కటికల యేసుదానం ఆదివారం తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొంటారని, క్రైస్తవ సోదరులంతా భక్తిశ్రద్ధలతో ఆరోజు దేవాలయంలో ప్రభుని ఆరాధిస్తారని దైవ ఆశీర్వాదములు పొందుకుంటారని కావున పల్నాడు ప్రాంతంలోనిదైవ సేవకులతో పాటు క్రైస్తవులు క్రైస్తవేతరులు విశ్వాసులు పాల్గొంటారని అందరికీ భోజన సదుపాయం ఉంటుందని, ప్రేమతో అందరిని ఆహ్వానిస్తు న్నామని తెలియజేశారు. ముటుకూరు ఏ ఈ ఎల్ సి సంఘం పెద్దల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.



## చింతలపూడి నగర పంచాయతీలో ఆర్ అండ్ బి అతిథిగృహం ఆవరణలో ఎమ్మార్పీఎస్, మరియు అనుబంధ సంస్థల ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేశారు.

జన సముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 26

ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ మందకృష్ణ మాదిగ కి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించింది. మందకృష్ణ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించటం పట్ల రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రధానినరేంద్ర మోడీకి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆతుకూరి సుబ్బారావు, ముప్పిడి సామ్యూల్, సంధిపం కిరణ్, కాటూరి ఏలియా, గంధం రాంబాబు, పలువురు నాయకులు కార్యకర్తలు శుభాభివందనాలు తెలిపారు.




## డిండి ఎలక్ట్రీషియన్ యూనియన్ ఆధ్వర్యంలో ఎగిరిన జాతీయ జెండా

జనసముద్రం జనవరి 26: డిండి :-

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని పవర్ ప్రైవేటు ఎలక్ట్రీషియన్ %౭% వెల్డర్స్ యూనియన్ భవనంనందు యూనియన్ అధ్యక్షుడు ఎండి మక్తర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు ఎండి రషీద్, బిజెపి నాయకులు గాయాల రాఘవేందర్,యూనియన్ గౌరవ అధ్యక్షులు కాసుల ఐలేష్ చారి,కంపిలి రమేష్ యూనియన్ సభ్యులు ఎస్.కె అన్వర్,హనుమంతు,విఠల్ గౌడ్, ప్రశాంత్ చారి,రజినీకాంత్ చారి, కొంపల్లి వెంకటేష్,కటికర్ల గోపాల్,కడారి శ్రీను,మాడిశెట్టి రమేష్,మల్లప్ప,గుడి శ్రీను,చాంద్ పాషా,ప్రభుదాసు,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



## డిండి ఆర్పిఆర్పి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

జనసముద్రం జనవరి 26: డిండి :-

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సామాజికవేత్త,ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కొర్ర రమేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష పాల్గొని జాతీయ పతాకవిష్కరణ గావించి విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు.దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమైనదని,సామాజిక ఆర్థిక రాజకీయ అంశాలపై దృష్టి సారించి,విజ్ఞాన శాస్త్రంలో రాణించి,భవిష్యత్తులో దేశానికి మేలు చేసే నాయకులుగా తీర్చి దిద్దుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించి, వారికి ప్రోత్సాహకంగా నగదు బహుమతులు అందజేశారు. అలాగే పదవ తరగతిలో 10 జీపీఏ సాధించే విద్యార్థులకు పదివేల రూపాయలు నగదు బహుమతి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు మరియు స్వర్డ్ సేవ, కుర్ర రాజేష్,చటావతి జబ్బర్,కుర్ర నవీన్,సభావత్ లక్పతి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో చనిపోయిన జనసేన పార్టీ నాయకుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జనసముద్రంన్యూస్, జనవరి 26, వెల్దుర్తి.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలంలోని రచ్చ మల్లపాడు గ్రామానికి చెందిన జనసేన నాయకులు బేతం శెట్టి పెద్ద కొండలు గతేడాది రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ రోజు వారి కుటుంబానికి నాదెండ్ల మనోహర్ చేతుల మీద 5 లక్షల రూపాయల చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల జనసేన పార్టీ సమన్వయ కర్త బూసా రామాంజనేయులు, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి మరియు వెల్దుర్తి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య, ఉపాధ్యక్షుడు తోట శ్రీను, గ్రామ అధ్యక్షుడు దండే రాజా, వాలంటీరు గుర్రాల మణి, చింతల మణి, రంగారావు, వెంకయ్య, అంజి పాల్గొన్నారు. గంధం మల్లయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ అని మరియు పవన్ కళ్యాణ్ కార్యకర్తల మంచి కోరుకునే వ్యక్తి అని పేర్కొన్నారు. వెల్దుర్తి మండలంలోని ప్రతి జనసేన కార్యకర్త జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకుంటే ఏదైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం - ఎమ్మెల్యే పాయం.

**- ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం.**

**-ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు చేరుతాయి.**



జనసముద్రం న్యూస్ , పినపాక, జనవరి 26.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, భూపాలపట్నం గ్రామపంచాయతీలో ప్రజా పాలన పథకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామని తెలియజేశారు. ప్రతి పేద ఇంటి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ హయంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని, ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీని అమలు పరుస్తామన్నారు. ఈ సందర్భంగా పథకాల మంజూరు కాపీలను ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సామాన్యుడి సంక్షేమ పథకాలు అందించలేకపోయిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంటే చూసి ఓర్వలేక రాద్ధాంతం చేస్తుందన్నారు. ప్రజలకు మేలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని, పదేళ్లు చేయడం చేతకాక ఇప్పుడు ఒరగబెడతామని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయి, అసహనంతో వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా భూపాలపట్నం పంచాయతీలో నూతనంగా 40 రేషన్ కార్డులు, 64 మంది పేదలకు ఇందిరమ్మ ఇ%శీ%డ్లు , 19 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 41 మంది రైతులకు రైతు భరోసా మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీఓ దామోదర్ రావు, మండల ప్రత్యేక అధికారి ఏడీఏబీ తాతారావు, తహశీల్దార్ నరేష్ ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వర రావు , డీటీ సమ్మయ్య, కే బాలకృష్ణ, ఏ ఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ వీరభద్రస్వామి, భూపాల పట్నం మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, కార్యదర్శులు, తదితరుల పాల్గొన్నారు.

## ప్రభుత్వం కొత్తగా ప్రారంభించే నాలుగు పథకాలకు సంబంధించి పైలేట్ ప్రాజక్ట్ గా కొత్తూరు(జి)ని సెలెక్ట్ చేసి గ్రామంలో ఉన్న అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు,రైతు ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులుకు హామీ పత్రాలు ఇవ్వడం జరిగింది.

జన సముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్) సంబంధిత అధికారులు లబ్ధిదారులు గ్రామస్తులు మరియు దరఖాస్తుదారులు అధిక సంఖ్యలో హాజరైనారు. గ్రామ సభ ప్రారంభం కాగానే మొదట రాష్ట్ర ముఖ్యమంత్రి గారి యొక్క సందేశం ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అందరికీ చూపించినారు. తర్వాత అధికారులు జాబితాలో సుక్క వెంకట నరసమ్మకు, రైతు భరోసాలో కట్ల నవీన్ కుమార్ కు, వెంపటి శీను, రేషన్ కార్డులో నవీన్ కుమార్ కు,మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అప్పాల వెంకటమ్మకు ఇట్టి పథకాలకు సంబంధించి పథకలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కురవి తహసిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో వీరబాబు, ఏవో నరసింహారావు మరియు స్పెషల్ ఆఫీసర్ నరసింహమూర్తి, కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గారు, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి గారు, నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్ గారు,సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి గారు, మాజీ జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి గారు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్ గారు, కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవిరా మోహన్ రావు గారు, మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, కురవి టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్ గారు, టౌన్ ఉపాధ్యక్షులు బాదే వీరభద్రం,మాజీ ఆలయ చైర్మన్ రాము నాయక్ గారు, మాజీ సర్పంచ్ తుకారం నాయక్ గారు, సీనియర్ నాయకులు వద్దుల సురేందర్ రెడ్డి గారు, కురవి యూత్ అధ్యక్షులు దడిగల శరత్, యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్, కొత్తూరు( జి) గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు ఉప్పలయ్య, రేకుల తండ గ్రామపార్టీ అధ్యక్షులు బానోతు లాలా నాయక్, బంజరాయి తండ గ్రామ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయక్, చేబోలి సురేష్, గోపానాయక్,మదర్,గాంధీ నాయక్, రామ్మూర్తి, పాల్గొన్నారు.





## జిల్లా ఉత్తమ హాస్టల్ వార్డెన్ అవార్డు అందుకున్న సికిందర్ భాష

అగలి ప్రతినిధి జన సముద్రం దినపత్రిక జనవరి 26

76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖలలో పని చేస్తున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా అగలి మరియు మధుడి హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తు ప్రజల నుండి మంచి ఆదరణ పొందిన సికిందర్ భాష కు ఎంతో ప్రతిష్టాత్మకమైన జిల్లా ఉత్తమ వార్డెన్ అవార్డు వరించింది ,ఆయనకు జిల్లా ఉత్తమ వార్డెన్ అవార్డు రావడంతో పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుతం ఉన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు మరియు తోటి అధికారులు హాస్టల్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



## నేచురల్ జస్టిస్ లీగల్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు

జన సముద్రం న్యూస్,26 జనవరి, అనంతపురం.

గణతంత్ర దినోత్సవ సందర్భంగా పొట్టి శ్రీరాములు హై స్కూల్ హై స్కూల్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగాఎయిర్ఫోర్స్ లో ఆర్ఎస్ నాగరాజు గారిని మరియు సంఘ సేవకురాలు ఆది లక్ష్మమ్మని సన్మానించడం జరిగింది సందర్భంగా న్యాచురల్ జస్టిస్ లీగల్ లీడర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడ్వకేట్ రామకృష్ణ గారు మాట్లాడుతూ రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ ఆర్ఎస్ నాగరాజు మరియు సంఘ సేవకురాలు ఆది లక్ష్మమ్మను సన్మానించుకోవడం గర్వకారణంగా ఉందని, విద్యార్థులు తమ హక్కు లను తెలుసుకొని బాధ్యతాయుతంగా నడవాలని కోరారు.పొట్టి శ్రీరాములు స్కూల్ హెడ్ మిస్సెస్ శ్రీదేవి గారు మాట్లాడుతూ రాజ్యాంగం గురించి విద్యార్థులకు చెప్పారు. ఈ సందర్భంగా స్కూల్లో జరిపిన ఆట పోటీల్లో ఉత్తమ విద్యార్థులుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.నాచురల్ జస్టిస్ లీడ్ అసోసియేషన్ సెక్రటరీ అనిల్ అడ్వకేట్ అనిల్ మాట్లాడుతూ నేటి బాలలు పౌరులు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించాడు. ఈ కార్యక్రమంలో నాచురల్ జస్టిస్ సభ్యులు దుర్గా మల్లేశ్వరి.మధుసూదన్. జయంతి స్కూల్ ఉపాధ్యాయులు మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.



## ఆవు పేడకు భారీగా డిమాండ్..! విపరీతంగా దిగుమతి చేసుకుంటున్న గల్ఫ్ దేశాలు.. కిలో ఎంతంటే

దేశంలోని రైతులకే కాకుండా భారతదేశ ఆర్థిక వ్యవస్థకు కూడా పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని అంచనా. అయితే, పేడ వల్ల ఏం లాభం అని చాలా మంది ఆశ్చర్యపోవటంలో సందేహం లేదు..కానీ, చాలా గల్ఫ్ దేశాలకు ముడి చమురు డబ్బులే ప్రధాన ఆదాయ వనరు. ఇంతకీ ఎందుకు ఎక్కువ పేడ కొంటున్నారు.. ఇండియా నుంచి ఇంత పేడ కొనడానికి కారణమేంటి? ఇక్కడ తెలుసుకుందాం.. ఆవు పేడకు భారీగా డిమాండ్..! విపరీతంగా దిగుమతి చేసుకుంటున్న గల్ఫ్ దేశాలు.. కిలో ఎంతంటే..!పెడితే పేడ అవుతుంది. గోడకు కొడితే పిడక అవుతుంది.. కాలిస్తే నోసలికి విభూతి అవుతుంది.. తట్టకుండా పెడితే ఎరువు అవుతుంది. అలాంటి పేడను కొందరు ముట్టుకోవడానికి కూడా వెనుకాడుతుంటారు. కానీ, ఈ పేడకు గల్ఫ్ దేశాల్లో విపరీతమైన డిమాండ్ ఉంది.. అవును మీరు విన్నది నిజమే.. గల్ఫ్ దేశాలు భారతదేశం నుండి పెద్ద మొత్తంలో ఆవు పేడను దిగుమతి చేసుకుంటాయి. మీడియా నివేదికల ప్రకారం, కువైట్ ఇటీవల భారతదేశం నుండి 192 మెట్రిక్ టన్నుల ఆవు పేడను దిగుమతి చేసుకున్నట్టుగా సమాచారం. .

ఇతర గల్ఫ్ దేశాలతో సహా భవిష్యత్తులో ఆవు పేడకు డిమాండ్ మరింత పెరుగుతుందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. కాబట్టి ఇది భారతదేశానికి మంచి ఆదాయ వనరుగా అవకాశం లేకపోలేదు. దేశంలోని రైతులకే కాకుండా భారతదేశ ఆర్థిక వ్యవస్థకు కూడా పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని అంచనా. అయితే, పేడ వల్ల ఏం లాభం అని చాలా మంది ఆశ్చర్యపోవటంలో సందేహం లేదు..కానీ, చాలా గల్ఫ్ దేశాలకు ముడి చమురు డబ్బులే ప్రధాన ఆదాయ వనరు. ఇంతకీ ఎందుకు ఎక్కువ పేడ కొంటున్నారు.. ఇండియా నుంచి ఇంత పేడ కొనడానికి కారణమేంటి? ఇక్కడ తెలుసుకుందాం..ఈ పేడను దిగుమతి చేసుకుని ఎండబెట్టి, పల్వరైజ్ చేసి ఖర్జూరం చెట్లకు ఎరువుగా వినియోగిస్తున్నారు.. వ్యవసాయంలో ఆవు పేడ ప్రత్యేక ఉపయోగాలపై పరిశోధనలు కూడా చేశారు. భారతీయులు తమ ప్రధాన వ్యవసాయ ఉత్పత్తి అయిన ఖర్జూరం చెట్లకు పేడపై ఆధారపడతారు. ఖర్జూరం పంటల పెరుగుదలకు ఆవు పేడ అత్యంత ప్రయోజనకరమైన పోషకాలలో ఒకటిగా వారు కనుగొన్నారు. ఖర్జూరం చెట్లకు ఎరువు వేస్తే దాని పండ్ల పరిమాణం పెరుగుతుందని, ఉత్పత్తి సాధారణం కంటే ఎక్కువ దిగుబడి వస్తుందని వారు చెబుతున్నారు. ఈ విధంగా కువైట్ సహా ఇతర అరబ్ దేశాల్లో పేడకు డిమాండ్ పెరిగింది టన్నుల పేడ ఉత్పత్తి అవుతుందని అంచనా. భారతదేశంలో ఆవు పేడను ప్రధానంగా ఎండబెట్టడం, ఇంధనం తయారు చేయడం కోసం ఉపయోగిస్తారు. అయితే, చైనా, విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి, బయోగ్యాస్ ఉత్పత్తి చేయడానికి పేడను ఉపయోగిస్తారు. ఇది వ్యవసాయంలో ఎరువుగా, సేంద్రీయ ఎరువుగా విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.ప్రస్తుతం కిలో ఆవు పేడ రూ.30 నుంచి రూ.50 పలుకుతోంది. గల్ఫ్ దేశాల నుంచి డిమాండ్ పెరగడంతో ధర మరింత పెరిగే అవకాశం ఉంది. 30 మిలియన్ టన్నుల బీఫ్ను మార్కెట్లోకి తీసుకురావడం వల్ల ఆర్థిక రంగంలో కొత్త పునరుజ్జీవనం వస్తుందని అంచనా.

## శ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్
తొర్రూరు మండల కేంద్రంలోని శనివారం స్థానిక తిరుమల గార్డెన్ మాతా శ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ ఆవిష్కరించడం జరిగింది.
ఈక్యాలెండర్ఆవిష్కరణకుంముఖ్య అతిథులుగా విశ్వతపస్వి. అష్టావధాని బ్రహ్మశ్రీ రామడుగు నరసింహాచార్య వేద పండితులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్వాహణ శాశ్వత నిధి కమిటీ సభ్యులు కల్లూరి నాగేంద్రచార్యులు. తంగేళ్ళపల్లి పూర్ణాచారి. ఆలుగోజు చంద్రశేఖరా చారి.



ఉప్పోజు రామేశ్వర చారి. బోగోజు సదానందాచారి. పబ్బోజువెంకటాచారి. అబ్బనపురిపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ స్కూల్ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

దామరచర్ల మండలం.
జనవరి 26.(జనసముద్రం న్యూస్):
మండల కేంద్రంలోని ముస్లిం కాలనిలో గల ఉర్దూ మీడియం పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్ అలీ మరియు ఉర్దూ స్కూల్స్ చైర్మన్ నాగమణి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో రెవిన్యూ రిటైర్డ్ జూనియర్ అసిస్టెంట్ షైక్ గఫార్,షైక్ బషీర్,షేక్ జాకీర్,షేక్ జానీమియా,షేక్ బుడేమియా,షేక్ రంజాన్ వలి,ఛోటు,మాబు,నదిం,



నాగుల్,అమీర్,ఖాషు,మైబు,ఖాషు,అఫ్రోజ్,గోపి,హకీమ్, సాజిత్,ముజమ్మిల్,మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



జనసముద్రం న్యూస్ భీమారం జనవరి 26:
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు భీమారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు'పోలీస్ స్టేషన్లో ఎస్సై కే శ్వేత, జాతీయ జెం డా ఎగురవేశారు, భీమారం మండల వ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మధుసూదన్, భీమారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయులు, కుల సంఘాల వద్ద కుల సంఘ నాయకులు గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.





జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 26:
76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా టేకుమట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.
అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు ఈగ సురేందర్ గారి కుమారుడు కీ"శే" ఈగ సూరజ్ గారి జ్ఞాపకార్థంగా బహుమతులు ప్రధాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి అంగన్వాడి కేంద్రం వరలక్ష్మి ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేసిన సురేందర్ ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు





జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 26:
జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు జైపూర్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు, బెజ్జాల మాజీ సర్పంచ్ తాటి జైపాల్ గౌడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు, ఆటల పోటీలలో గెలుపొందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు,
ప్రాథమిక పాఠశాలకు ప్రభుత్వం ప్రహరీ గోడ మంజూరు చేయగా గోడ నిర్మాణానికి మాజీ సర్పంచ్ జైపాల్ గౌడ్ కు చెందినపట్టా భూమి నుండి స్థలాన్ని పాఠశాలకు ఇవ్వడం జరిగింది,
ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జన్నారం జింకల పార్కు కల్వర్టు వద్ద అదుపుతప్పిన బైక్ ఒకరు మృతి

జన సముద్రం న్యూస్ జన్నారం మండలం
జనవరి 25 శనివారం రోజున రాత్రి సుమారు 8:30 ప్రాంతంలో చింతగూడ గ్రామానికి చెందిన పూదరి నాగేష్ గత నాలుగు రోజుల క్రితమే గల్ఫ్ కంట్రీ నుంచి ఇంటికి వచ్చినాడు అతను జన్నారంలోని తన రెండు సంవత్సరాల క్రితమే జన్నారంలో ఇల్లు కట్టుకొని భార్య పిల్లలతో అక్కడే ఉంటున్నాడు గల్ఫ్ నుంచి వచ్చి నాలుగు రోజులు కావడంతో తన తల్లిదండ్రులను చూడాలని చింతగూడ గ్రామానికి వచ్చి తిరుగు ప్రయాణంలో \TS 01E R 2174 గల బైక్ పై జన్నారం వైపు వస్తున్న సమయంలో అదుపుతప్పి రోడ్డుకు ఉన్న డివైడర్ను డి కొట్టుకొని కల్వర్టులో పడి అక్కడికక్కడే మృతి చెందాడు అనంతరం నాగేష్ ను పోస్టుమార్టం నిమిత్తం జన్నారం ఎస్సై రాజవర్ధన్ లక్షట్ పేట ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించారు నాగేష్ కు భార్య ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియ రావలసి ఉంది

## జెండా పండుగలో భాగంగా స్కూల్ పిల్లలకి బుక్కులు పెన్నులు పంపిణీ



జనసముద్రం న్యూస్ హన్మకొండ జనవరి 26:
76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్కతుర్తి మండల సూరారం గ్రామం ఆటో యూనియన్ జెండా పండుగ లో భాగంగా స్కూల్ పిల్లలకి బుక్కులు పెన్నులు పంపిణీ చేయడం జరిగినది ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చల్లూరి వేణు అధ్యక్షులు గుండేటి లక్ష్మీనారాయణ వైస్ ప్రెసిడెంట్ కుర్ర వెంకటేష్ కోశాధికారి మోటం చంద్రమౌళి చల్లూరి సాధానందం మహేందర్ వెంకటేష్ సురేష్ రవి పాల్గొన్నారు

## జన్నారం మండలంలో మాల సంగం ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు





జనసముద్రం న్యూస్ జన్నారం మండల జనవరి 26:
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో జన్నారం మండల మాల మహానాడు మండల అధ్యక్షుడు దాముఖ కరుణాకర్ జనరల్ సెక్రెటరీ కండ్లే శ్రవణ్ కుమార్ ఉపాధ్యక్షులు బోట్ల సంజీవ్ కోడి ఇసాక్ జక్కుల సురేష్ కండ్లే సత్తన్న సీటిమల భరత్ కుమార్ పాత బాలరాజ్ సామల లక్ష్మణ్ బోట్ల భాగ్య రావు మరియు మాల మానాడు జన్నారం మండల యూత్ అధ్యక్షుడు అంబటి శరత్ జనరల్ సెక్రెటరీ దాసండ్ల నవీన్ ఉపాధ్యక్షులు నెమలికొండ సాయి కొప్పుల రాము కోడి హరీష్ రవి మరియు జన్నారం మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## వెంకిర్యాలలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.26)
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే నరసింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్య జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చేరుకు అచ్చయ్య గౌడ్,చింతల శ్రీను రెడ్డి,చెరుకు బాల్రాజ్ గౌడ్,ఇటికాల శంకరయ్య ముదిరాజ్,చెరుకు కుమార్ గౌడ్,ఎలిజాల బాలరాజ్ గౌడ్,నాన్నవాళ్ల ప్రభాకర్ రెడ్డి,తలారి మల్లేష్ ముదిరాజ్,నకీర్త అశోక్ ముదిరాజ్,కునోజు లక్ష్మీనారాయణ చారి,పొన్న పాండు,ఓట్టి పల్లి కుమార్,పాల భాస్కర్ గాయపాక,సోము వెంకటేష్,ఉప్పల మల్లేష్,ముద్దగొని మల్లయ్య గౌడ్,చిన్న రాముల మల్లేష్,నాశబోయిన ప్రసాద్,పొన్న సురేందర్, ముద్దగొని రవి గౌడ్,యాకరి రమేష్,నాశబోయిన శ్రావణ్,చిలువ రాజు సతీష్,మార్తా కృష్ణ,లింగాల మహేందర్,బైండ్ల సుధాకర్,నీలకంటి ఆంజనేయులు,అరిగే లక్ష్మయ్య,పాండు చారి,నాశబోయిన అనిల్,కనుక చారి,శేఖర్ ముదిరాజ్,దుర్గ ప్రసాద్,చింటూ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత



జనసముద్రం న్యూస్ భీమారం జనవరి 26:
రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినరేషన్కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా లబ్ధిదారులభీమారంమండలంలో ఎంపికైన దాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలు అధికారులు అందజేశారు,
ఈ కార్యక్రమంలో భీమారం మండల ప్రత్యేక అధికారి కల్పన, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో మధుసూదన్, ఎంపీ ఓ సతీష్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, ఉపాధి హామీ ఏపీఓ జీనత్, దాంపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

చొప్పదండి(జనసముద్రం న్యూస్)
చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని స్థానిక నాయకులతో కలసి జెండా ఆవిష్కరణ చేసిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం, దేశప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించబడ్డ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని అధికారులకు, పాత్రికేయ మిత్రులకు, నియోజకవర్గ ప్రజలందరికీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన



జాతీయ జెండాను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర వస్తువుల పంపిణీ చేసిన కౌన్సిలర్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండిమున్సిపాలిటి పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికలకు నిత్యవసర వస్తువులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఫోరం అధ్యక్షుడు, కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో కౌన్సిలర్ కావడం చాలా అదృష్టంగా ఉందని ఈ ఐదు సంవత్సరాల పదవీకాలం ముగిసినందున కి.శే మాదూరి అంజయ్య జ్ఞాపకార్థం మాదూరి సరోజన గారి చేతుల మీదుగా మున్సిపల్ కార్మికులందరికి సన్మానం చేసి నిత్యవసర వస్తువులు దుస్తులు, చీరలు, బియ్యం, నూనె, పప్పు, సబ్బులు, మెదలగు సరుకులను అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గుర్రం నీరజ భూమారెడ్డి, ఇప్పనపెల్లి విజయ సాంబయ్య, కొట్టే అశోక్, చేపూరి హేమ - సత్యనారాయణ, బిజిలి అనిత, కొత్తూరి మహేష్, కొత్తూరి స్వతంత్ర భారతి నరేష్, పేరుమాండ్ల మానస గంగయ్య, దండె జమున కృష్ణ, అజ్జు, కొత్త గంగారెడ్డి, కొల్లూరి ఆనందం, కటుకం మహేష్, సాంబయ్య, మల్లేశం, ఖాజు, మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సేవాదళ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ.

జనసముద్రం న్యూస్ స్టాఫ్ తెలంగాణ:
గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాంగణం లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా భారత్ ప్రజాస్వామ్య వ్యవస్థ మహాత్మ గురించి ప్రస్తావిస్తూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు భారత గణతంత్ర దినోత్సవ



పురస్కరించుకొని ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తి అనుగుణ ప్రజాస్వామ్యపరిరక్షణ దేయంగా సగాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.
జెండా ఆవిష్కరణ అనంతరం సేవాదళ్ఆధ్వర్యంలో రాలి సందర్భంగా జండా ఊపి ప్రారంభించినారు పీసీసీ ప్రెసిడెంట్ ఈరోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ రాలి గాంధీభవన్ నుంచి గన్ పార్క్ వరకు రాలి సంవిధాన్ బచావో ర్యాలీలో పాల్గొన్న సేవాదళ్ స్వతంత్ర భారతదేశానికి మార్గ నిదర్శనం మన భారత రాజ్యాంగం ముమ్వెనల జెండాకి సగర్వంగా సలాం చేద్దాం అఖండ భారత జాతికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ రియాజ్ గారు పాల్గొన్నారు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి గూడూరు నరసింహ ముదిరాజ్ ప్రభాకర్ రెడ్డి ఆదినారాయణ సుబ్బార్ శ్రీనివాస్ ఠాకూర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకుంటున్న యూసఫ్. ఉత్తమ అవార్డ్ అందుకుంటున్న యూసఫ్.

పుల్లల చెరువు,జనవరి 26 జన సముద్రం న్యూస్.
మండలంలోని పెద్ద పీఆర్సీ తండా సచివాలయంలో పశుసంవర్ధక సహాయకులుగా విధులు నిర్వజిస్తున్న షేక్.యూసఫ్ ఉత్తమ అవార్డ్ కు ఎంపికయ్యారు.
గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు లో కలెక్టర్ తమీమ్ అన్సారీ యా,ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు,ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



## జిల్లా ఉత్తమ బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్ అవార్డు అందుకున్న ఇన్చార్జి ప్రిన్సిపాల్ అయిన మన వనపాల్ రెడ్డి



జన సముద్రం దినపత్రిక జనవరి 26
76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖలలో పని చేస్తున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కారంపూడి లోనే ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న మన వనపాల్ రెడ్డి గారుకు ఎంతో ప్రతిష్టాత్మకమైన జిల్లా ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు రావడంతో అవార్డు వరించింది ,ఆయనకు జిల్లా ఉత్తమ అవార్డు రావడంతో పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుతం ఉన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు మరియు తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సిబ్బందులు మరియు స్టూడెంట్లు అభినందనలు తెలియజేశారు.
గతంలో పనిచేసిన అన్ని స్కూల్స్ తో పాటు స్కూల్ స్థాయి నుంచి డిస్టిక్ కోఆర్డినేటర్ మరియు స్టేట్ సొసైటీ ఆఫీస్ వరకు మంచి గుర్తింపు పొంది ఉన్నారు కావున వనపాల్ రెడ్డి గారికి అందరి తరపున అభినందలు తెలియజేస్తున్నాము
ప్రస్తుతం ఉన్న స్కూల్ ని రూపురేఖలు మార్చుతోపాటు ఇదివరకు పనిచేసిన స్కూల్లో కూడా మంచి గుర్తింపు పొంది ఉన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి)
76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోతిరెడ్డి పేట గ్రామములో లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రావుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ తన కుమారుడు కీర్తిశేషులు చందుపట్ల వెంకటేష్ జ్ఞాపకార్థం గత కొన్ని సంవత్సరాలుగా పిల్లలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపినారు.




దేశ స్వాతంత్రం కొరకు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశభక్తిని చాటుకున్న మహనీయుల త్యాగాలను మనమందరము అనునిత్యము స్మరించుకొనవలసిన అవసరము ఉందని తెలుపుతూ వారి త్యాగాల పునాదులపై సిద్ధించిన దేశ స్వాతంత్రాన్ని కాపాడుకుంటూ ఈప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో పౌరులందరూ బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తించి దేశ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యదర్శి లావణ్య మాట్లాడుతూ దేశం యొక్క రక్షణకు ప్రతి పౌరుడు ఒక సైనికునిగా పనిచేయాలని కోరినారు. కార్యక్రమములో మాజీ ఉపసర్పంచ్ సందు పట్ల రాజేందర్ ,పాఠశాల కమిటీ చైర్ పర్సన్ చింత రాజేశ్వరి, మూల చంద్రశేఖర్ రెడ్డి, గోలి రంగారెడ్డి ,మంతెన సురేందర్, పాఠశాల కమిటీ అంగన్వాడీ టీచర్ సొల్లేటి రజిత ,పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ తమ్మ బిక్షపతి, మామిడి రమేష్ ,కరోబార్ బొంగోని శ్రావణ్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యావంతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం జనవరి 26 : గంగారం మండల కేంద్రము లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఆవిష్కరించారు.అనంతరం జాతీయ గీతం ను అందరూ ఆలపించి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి దేశ భక్తిని చాటుకున్నారు.

ఆ మహనీయుల త్యాగాలను మనమందరం అనునిత్యము స్మరించుకోవలసిన అవసరము ఉందని తెలుపుతూ వారి త్యాగాల పునాదులపై సిద్ధించిన దేశ స్వాతంత్ర్యం ను కాపాడుకుంటూ ఈ ప్రజా స్వామ్య గణతంత్ర రాజ్యంలో పౌరులందరు భాధ్యత యుతంగా తమ విధులను నిర్వర్తించి దేశ అభ్యున్నతికి పాటుపడాలని దేశ రక్షణకు ప్రతి పౌరుడు ఒక సైనికుడిలా పని చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచులు.నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు సీతక్క అభిమానులు మీడియా మిత్రులు.ఎమ్మార్పీస్గంగారంమండలఅధ్యక్షులు.రిపోర్ట ర్ మెంతినీ సురేష్ ఐజేయు అధ్యక్షులు బుర్కా యాదగిరి సేవాలాల్.సారయ్య.రాములు పురుషోతం ఎంద్రోలర్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలి**
**- మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.26) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని గుర్రాల దండి గ్రామంలో ఆదివారం రోజున ఆర్ పి ఎల్-(2) క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ని బీబీనగర్ మండలం మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి బొక్క జైపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత అత్యంత ప్రమాదకరమైన డ్రగ్స్ గంజాయి దూరంగా ఉండాలని అన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఆన్ లైన్ లో రోజుకు ఒక్క రకమైన క్రికెట్ బెట్టింగులు ఫ్రీగా అంటూ యువత ని ఆకర్షించి వారి జీవితాన్ని నాశనం చేస్తున్నాయని అన్నారు.యువత చెడు మార్గంలో వెళ్లకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు యువకులపై కూడా ఉందని అన్నారు.గ్రామీణ



క్రీడలు యువతను మానసికంగా ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా తయారు కావడానికి ఎంతో గానో దోహదపడుతున్నాయని,ప్రతి క్రీడాకారుడు తన చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని తన నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయం సాధించి యువత విడాస్ఫూర్తితో అలవార్చుకోని ముందుకు సాగాలని యువతకు ఉత్సాహం ఇచ్చారు.గుర్రాల దండి గ్రామంలో యువకులు అందరూ కలిసి ఆటలు ఆడడం చాలా సంతోషకరమని బొక్క జైపాల్ రెడ్డి అన్నారు.అనంతరం బొక్క జైపాల్ రెడ్డి కి గ్రామ యువకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి,గుర్రాల దండి



మాజీ సర్పంచ్ బానోతు లాలు నాయక్,మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్,గుర్రాల దండి మాజీ ఉపసర్పంచ్ వంగూరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ సతీష్ నాయక్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్. బానోత్ నరేందర్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కొంతం భాస్కర్ గౌడ్,ధరావత్ రమేష్ నాయక్,కొత్త స్వామి,బిక్షపతి నాయక్ కొత్త లింగం,ధరావత్ బిక్కు,సుమన్,జక్కి నరసింహ మీసాల అజయ్,కొత్త నేతాజీ,ధరావత్ గణేష్,శీను, శివ, శ్రీనివాస్, సతీష్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పెద్ద పాపయ్యపల్లి గ్రామ పద్మశాలి సేవా సంఘంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 26) పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు సంగెం సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. తదనంతరం పద్మశాలి సంఘం సభ్యులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .సంఘంలో కులభాంధవులతో మాట్లాడుతూ పద్మశాలి సంఘం ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇక ముందుకూడా ఇలాగే ఐక్యతతో ఉండాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక , గౌరవ అధ్యక్షులు సంగెం అయిలయ్య,

**సలహాదారులు:** సుంకెనపల్లి శ్రీనివాస్,తలకొక్కుల శ్రీనివాస్ ,కొక్కుల రవిందర్ ఉపాధ్యక్షులు సంగెం మల్లయ్య,ప్రధానకార్యదర్శసుంకెనపెల్లిరాజేష్,సహాయకా ర్యదర్శికుసుమరాజమౌళి,కోశాధికారిబొల్లులింగమూర్తి,

**లీగల్ అడ్వైజర్ :** సుంకెనపెల్లి రాము ,కార్యవర్గ సభ్యులుబీ సంగెం శ్రీధర్ (రైస్ మిల్),కుసుమ రాజకుమార్,కుసుమ ఈశ్వర్ ,కొక్కుల సుధాకర్,చిదురాల చంద్రమౌళి, తలకొక్కుల హరిప్రసాద్,తలకొక్కుల సమ్మయ్య,గుండేటి సమ్మయ్య ,జడల మోహన్,వేముల శ్రీనివాస్, సంగెం కృష్ణమూర్తి మరియు కుల బాంధవులు పాల్గొన్నారు

# డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ డీపీవు ఏ.ఆవులయ్య ,ఏలూరు జిల్లా వారి ఆదేశాలు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
చింతలపూడి జనవరి 26

చింతలపూడి ప్రోహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిది లో డ్రై డే సందర్భముగా చింతలపూడి మండలం సుప్రీమ్ పేట గ్రామంలో దాడులు నిర్వహించగా సుప్రీమ్ పేట గ్రామమునకు చెందిన కాటూరి సామీయేలు అను వ్యక్తి వద్ద నుండి (7) 180 యంల్ పరిమాణము గల డ్యూటీ పైయి డ్డీపీల్ మద్యం సీసాలు మరియు టి .నరసాపురం మండలం లో గంగిరెడ్డిపాలెం గ్రామం లో అల్లం ఏడుకొండలు అను వ్యక్తి నుండి (8) 180 యంల్ పరిమాణం గల డ్యూటీ డీపీల్ పెయిడ్ మద్యం సీసాలును స్వాధీన పరుచుకొని, వారిరువురు పై బెల్ట్ షాపు కేసు నమోదు చేయడమైనది!

అలాగే ఈ రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా



చింతలపూడి ఎక్సైజ్ సి. ఐ. పి.అశోక్ ఏలూరు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు!

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్



ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహారావు, అబ్దుల్ ఖలీల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ పి.అశోక్ తెలిపినారు !

# జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ కి వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 26) హుజురాబాద్: గత 30 ఏళ్లుగా పంజాల ప్రతాప్ గౌడ్ వైద్య ఆరోగ్యశాఖలో అందిస్తున్న సేవలకు గాను జిల్లా ఉత్తమ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ హెూదాలలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించుటలో విశేషంగా కృషిచేసిన పంజాల ప్రతాప్ డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ గా ఉత్తమ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిగా ఎంపిక చేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పంజాల ప్రతాప్ కి జిల్లాస్థాయి అవార్డు రావడం పట్ల హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ బి చందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్



శ్యామ్, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ రగోతంరెడ్డి, డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# దొనకొండ మండల కేంద్రంలోని అన్ని శాఖల కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు







జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి స్థానికదొనకొండమండలంలోనిఅన్ని కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కరెంటు ఆఫీసులో పోలీస్ స్టేషన్లో ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగబద్ధంగా పాలన సాధించుకునే రోజును గణతంత్ర దినోత్సవంగా ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఇదే ఆశయంతో అన్ని రంగాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షను పలువురు వ్యక్తం చేశారు. మండల విద్యుత్ అధికారి నాగూర్ షరీఫ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో మరింత ఉత్తమ సేవలు అందించి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని ఉద్ఘాటించారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయుడు ఆదిమూలపు ప్రభుదాస్ మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులని విద్యార్థులు బాగా చదువుకొని ఎదిగి రాజ్యాంగ పరిరక్షణకు భారత దేశ అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా చిన్నారులకు స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టారు

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జనసముద్రం న్యూస్ జనవరి 26: డిండి :-
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక జాతీయరహదారి చౌరస్తాలో డిండి పట్టణపార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పున్న లింగమయ్య, పీర్ మహమ్మద్,డిండి పట్టణపార్టీ యూత్ అధ్యక్షులు ఎండి రషీద్, కాసుల ఐలేష్ చారి,ఎండి జహంగీర్,జయవర్ధన్,జంతుక రేణయ్య,ఎండి బాసిద్,వినోద్, మోయిన్ బాబా,అవుట రామస్వామి,నజీర్,గొడుగు శ్రీశైలం,మునగపాటి శ్రీను, జూలూరి వెంకటేష్,బాధమోని రామచంద్రం గౌడ్,



లక్ష్మయ్య, అక్బర్,బుష్పాక సాయి,శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎస్సై సంపత్ కుమార్. పుల్లల చెరువు లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు.

పుల్లల చెరువు,జనవరి 26 జనసముద్రం న్యూస్. మండల కేంద్రమైన పుల్లల చెరువులో 76 వ గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ బాల కిషోర్,మండల పరిషత్ కార్యాలయంలో ఏవో మరియదాసు,పోలీస్ స్టేషన్ లో ఎస్సై సంపత్ కుమార్,కెజిబివి లో ప్రిన్సిపాల్ లిల్లీప్రకాశవాని,ఎంఎన్ డీకే పాఠశాలలో డైరెక్టర్ వి.వీరయ్య,హై స్కూలు లో హెచ్.ఎం.శ్రీనివాసరెడ్డి జాతీయ పతకాలను ఆవిష్కరించారు.ఎందరో మహాను భావుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యంసిద్ధిన్చిందన్నారు.
అనంతరం రాజ్యాంగాన్ని తయారుచేసారన్నారు.ప్రతి సంవత్సరం జనవరి 26 న గణతంత్ర వేడుకలను జరుపుకుంటున్నామనిపలువురు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అధికారులు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.



H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram